## శ్రీవారి పాదాల దొరికిన ప్రాంతంలో ఆలయ నిర్మాణం చేపడతా : ఎమ్మెల్యే నాని

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** తిరుపతికి సమీపాన రామచంద్రపురం మండలంలో శ్రీవారు స్నానం చేసి నామాలు ధరించిన నామాల కాలువలో ఇటీవల శ్రీవారు పాదాల దొరకడం స్వామివారి మహత్యమని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. శనివారం అయిన మీడియాతో మాట్లాడుతూ కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి వారు నామాల కాలవలో స్నానం చేసి నామాలు ధరించిన పవిత్రమైన కాలవ గట్టుపైన శ్రీవారి ఆలయ నిర్మాణం టీటీడీ వారి సహకారంతో చేపడతామ న్నారు. అలాగే నామాల కాలవ యొక్క పవిత్రత భక్తులందరికీ చేరే విధంగా కృషి చేస్తామన్నారు. ఇప్పటికీ స్వామి వారి పాదాలు పైభాగం జత కావడం స్వామి వారి మహత్యమన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.




18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

ఆదివారం | 9 ఫిబ్రవరి 2025 | పేజీలు 9


# బీసీ సంక్షేమ వసతిగృహాల్లో పదిలో వంద శాతం ఉత్తీర్ణ కావాలి



- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- తరుచూ హాస్టళ్లను సదర్శించండి
- జిల్లా స్థాయిలో బీసీ సంక్షేమ శాఖాధికారులకు మంత్రి ఆదేశం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా రాబోయే పదో తరగతి పరీక్షల్లో బీసీ హాస్టళ్లలో వంద శాతం మేర ఫలితాలు రావాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. ఇందుకోసం విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్ అందజేయాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి స్పెషల్ క్లాస్ లు నిర్వహించాలని ఆదేశించారు. శనివారం తిరుపతిలో పద్మావతి గెస్ట్ హౌస్‌లో జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారులతో మంత్రి సవిత సమీక్షా సమావేశం నిర్వహించారు. మరో నెల రోజుల్లో జరగనున్న పదో తరగతి పరీక్షల నేపథ్యంలో బీసీ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల విద్యార్థుల ప్రిపరేషన్ గురించి అడిగి తెలుసు కున్నారు. హాస్టళ్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థులను ఒత్తిడికి గురిచేయ కుండా, పరీక్షలకు సిద్ధమయ్యేలా సన్నద్ధం చేయాలన్నారు.

పాఠాలపై అవగాహన కలిగేలే బోధించా లన్నారు. మెటీరియల్ అందజేయాలని, వెనుక బడిన విద్యార్థులపై దృష్టి సారించి, ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. విద్యార్థుల తల్లి దండ్రుల నమ్మకం నిలబెట్టుకునేలా కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా పదో తరగతిలో ఫలి తాలు వచ్చేలా కృషి చేయాలన్నారు.

### నిధుల సమీకరణలో అలసత్వం వద్దు...

బీసీ హాస్టళ్ల అభివృద్ధికి ప్రభుత్వం అందజేసే నిధులతో పాటు సీఎస్ఆర్ ఫండ్స్, ఎంపీ ల్యాడ్స్ నిధుల సేకరించాలని బీసీ సంక్షేమ శాఖాధికారులను మంత్రి సవిత ఆదేశించారు. సీఎస్ఆర్ ఫండ్స్ కోసం జిల్లా పరిధిలో పరిధిలో ఉన్న పరిశ్రమల యాజ మాన్యాలను కలవాలన్నారు. ఇందుకు జిల్లా కలెక్టర్‌ను సంప్రదించాలన్నారు. పార్లమెంట్ సభ్యుల నుంచి ఎంపీ ల్యాడ్స్ నిధులు వచ్చేలా కృషి చేయాలన్నారు. ఎంపీలిచ్చే నిధులతో వారి పార్లమెంట్ పరిధిలో ఉన్న బీసీ హాస్టళ్ల అభివృద్ధికి వెచ్చించనున్నట్లు తెలియ జేయాలన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో అందరూ ఎంపీలకు ఎంపీ ల్యాడ్స్ నిధుల కోసం లేఖలు రాసినట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే కొందరు ఎంపీలు తమ పార్లమెంట్ పరిధిలో ఉన్న బీసీ హాస్టళ్ల అభివృద్ధి నిధుల కేటాయింపునకు అంగీకారం తెలిపార న్నారు. గత బడ్జెట్‌లో కేటాయించిన నిధులు వినియోగించి హాస్టళ్ల మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. దాతలను సంప్రదించి, విరాళాలు సేకరించి హాస్టళ్లలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని మంత్రి సవిత సూచించారు.

### ఎప్పటికప్పుడు హాస్టళ్లను సందర్శించండి...

జిల్లా స్థాయి బీసీ సంక్షేమ శాఖా ధికారులు ఎప్పటికప్పుడు తమ పరిధిలో ఉన్న హాస్టళ్లను సందర్శిం చాలని మంత్రి సవిత ఆదేశించారు. తప్పనిసరిగా హాస్టల్ విజిట్స్ చేయా లని, దీనికి సంబంధించిన నివేదిక తనకివ్వాలని స్పష్టంచేశారు. జిల్లా స్థాయి అధికారులు తరుచూ హాస్టళ్లు సందర్శించడం వల్ల వార్డెన్లు, ఇతర సిబ్బంది అప్రమత్తం గా ఉంటారన్నారు. గత ప్రభుత్వం పెట్టిన డైట్

మిగతా 2లో

## మంచి పుస్తకం ఒక మంచి స్నేహితుడి వంటిది

- ప్రతి ఒక్కరూ మంచి పుస్తక పఠనం వారి దైనందిన జీవితంలో భాగంగా అలవర్చుకోవాలి
- భారతీయ విద్యా భవన్ వారు ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన భేష్
- కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మంచి పుస్తకం ఒక మంచి స్నేహితుడి వంటిదని, పుస్తక పఠనం ఒక మంచి అలవాటు అని ప్రతి ఒక్కరూ రోజూ కొంత సమయం మంచి పుస్తక పఠనా నికి కేటాయించి వారి దైనందిన జీవి తంలో అలవర్చుకోవాలని యువతకు తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్.ఎస్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఇస్కాన్ టెంపుల్ ఎదురుగా ఉన్న ప్రాంగణంలో వారం రోజులకు పైగా కొనసాగుతున్న 17వ తిరుపతి పుస్తకప్రదర్శనను కలెక్టర్ దంపతులు చిన్నారితో కలిసి సందర్శిం చారు. కలెక్టర్ మాట్లాడుతూ భారతీయ విద్యా భవన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 17వ తిరుపతి పుస్తక ప్రదర్శన ప్రజల మన్ననలు పొందుతు వారం రోజులుగా కొనసాగుతున్నదని, ఎన్నో అమూల్యమైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, తిరుపతి ప్రజలు ప్రతి ఒక్కరూ సందర్శిం చాలని, మంచి పుస్తకం ఒక మంచి స్నేహితుడి వంటిదని, మంచి పుస్తక పఠనం మంచి అలవాటు గా మన దైనందిన జీవితం లో భాగంగా అలవర్చుకుం టే జ్ఞానం పెంపొ ందుతుం దని తెలిపారు. కలెక్టర్ దంపతులు చిన్నారితోకలిసి పుస్తక ప్రదర్శనను తిలకిం చి పలు పుస్తకాలను కొను గోలు చేశారు. ఈ పుస్తక ప్రదర్శనలో



మిగతా 2లో

## కోర్టు భవనాలు, జడ్జిల నివాస భవన సముదాయాలు ప్రారంభం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు – బెంగళూరు రోడ్డు లో నూతనంగా నిర్మించిన నాలుగు కోర్టు భవనాల సముదా యాన్ని నలుగురు జడ్జిల నివాస భవన సముదాయాలను సుప్రీంకోర్టు న్యాయమూర్తి, హైకోర్టు చీఫ్ జస్టిస్‌తో కలిసి శనివారం ప్రారంభించారు. వీరితో పాటు హైకోర్టు జడ్జిలు జస్టిస్ బి.కృష్ణ మోహన్, జస్టిస్ టీసీడీ శేఖర్‌లు పాల్గొన్నారు. ఈ ప్రారంభోత్సవానకు విచ్చేసిన సుప్రీంకోర్టున్యాయమూర్తి, హైకోర్టు చీఫ్ జస్టిస్‌లకు కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ మణి కంఠ చందోలు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలకగా పురోహి తులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. సర్వమత ప్రార్థ నలు చేసిన అనంతరం భవనం ప్రారంభోత్సవం చేశారు. అనంతరం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సరస వెంకట నారాయణ భట్, పోలీసులచే గౌరవ

మిగతా 2లో

## పెండింగ్‌లోని బీపీఎస్, ఎల్ఆర్ఎస్‌కి దరఖాస్తు చేసుకోండి: కమిషనర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో పెండింగ్‌లో ఉన్న బీపీఎస్, ఎల్ఆర్ఎస్‌కి దరఖాస్తు చేసుకోవా లని కమిషనర్ ఎన్.మౌర్య శనివారం ఒక ప్రకట నలో తెలిపారు. 2019వ సంవత్సరంలో దర ఖాస్తు సమర్పించి ఇప్పటికీ క్రమబద్ధీకరణ కాకుండా పెండింగ్‌లో ఉన్న అర్జీదారులకు మార్చి 31వ తేదీవరకు మరో అవకాశం కల్పిస్తున్నా మని తెలిపారు. అలాగే 2020వ సంవత్సరంలో ప్రభుత్వం జారీచేసి న లేఔట్ రేగులరైజేషన్ స్కీం-2020లో అనుమతిలేని లేఔట్లు, ప్లాట్లు కమబద్ధీకరించుకోవడానికి మరో అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. భవనాలు క్రమబద్ధీకరిం చుకోవడం వలన ప్రత్యేకంగా ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ పొందవలసిన అవసరము లేదని, భవిష్యత్తులో భవన నిర్మాణ ఫీజులో మినహాయింపు ఉంటుందని, ఆస్తిపన్ను పై ఎటువంటి పెనాల్టీ ఉండదని తెలిపారు. ఎల్.ఆర్.ఎస్. ను 2007 తరువాత తిరిగి అమలులోకి తేవడం జరిగిందన్నారు. లేఔట్లు, ఫ్లాట్లు క్రమబద్ధీక రించుకోవడం వలన 14శాతం ఓపెన్ స్పేస్ చార్జీలు మినహాయింపు ఉంటుందని, పీనల్ చార్జీల నుండి మినహాయింపు ఉంటుందని, రోడ్డు, యాజమాన్య హక్కులు ధ్రువీకరించబడతాయని తెలిపారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు.



## బీసీ సంక్షేమశాఖ వసతిగృహాల్లో
# పదిలో వందశాతం ఉత్తీర్ణత కావాలి

(మొదటిపేజీ తరువాయి)



బకాయిలు చెల్లించామన్నారు. విద్యార్థుల భవిష్యత్తు మన చేతిలో ఉందని, అధికారులంతా బాధ్యతాయుతంగా పనిచేయాల్సి ఉందని మంత్రి సవిత స్పష్టంచేశారు. ఈ సమీక్షా సమావేశంలో బీసీ జిల్లా సంక్షేమ శాఖాధికారి చంద్రశేఖర్, ఏబీసీడబ్ల్యూఈఓలు బి.జ్యోస్న, ఐ.కృష్ణయ్య, కె.లక్ష్మీనారాయణ, వెంకటేశ్ పాల్గొన్నారు.

# చెత్త నుంచి సంపద సృష్టికి శిక్షణ

**గూడూరు, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతతోపాటు ఆర్థిక వనరులు లభించే



విధంగా తీసుకోవాల్సిన చర్యలపై అదానీ ఫౌండేషన్‌చే శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శనివారం అదానీ ఫౌండేషన్, తమ్మినపట్నం గ్రామ పంచాయతీ, పోలేరమ్మతల్లి మహిళా బృందంతో కలిసి ఘన వ్యర్థాలను తడి చెత్తను కంపోస్ట్‌గా మార్చడం ద్వారా వ్యర్థాలను కంపోస్ట్ గా మార్చడానికి శిక్షణను నిర్వహించింది. శానిటేషన్ మేనేజ్‌మెంట్ ట్రైనర్ సాయినాథ్ అదానీ ఫౌండేషన్ యొక్క విలేజ్ శానిటేషన్ ప్రోగ్రాం టీమ్ లీడర్‌లకు, గ్రామ పారిశుధ్య వాలంటీర్‌లతో పాటు గ్రామస్తులు, తమినపట్నం గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు శిక్షణ ఇచ్చారు. సిఎస్ఆర్ హెడ్ రాజేష్ రంజన్ మాట్లాడుతూ, పరిసరాల”పరిశుభ్రంగా ఉంచడం అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ యొక్క భాగంగా అదానీ ఫౌండేషన్ ఈ ప్రవర్తనా సంస్కృతిని అదానీ కృష్ణపట్నం పోర్ట్ యొక్క పరిధిలోని గ్రామాల ప్రజల్లోఅవగామన పెంచుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మలదిబ్బ, ఆర్కాటపాలెం గ్రామస్తులు, కాపుల సహకారంతో అదానీ ఫౌండేషన్‌కు చెందిన డాక్టర్ సిహెచ్ రమేష్ బాబు, రవీంద్ర టిపి మురళి, షేక్ షాల్ హమీద్ టీమ్ లీడర్లు శ్రీనివాసులు, రామ్‌మూర్తి పాల్గొన్నారు.

# బీజేపీ ఘనవిజయంపై బీజేవైఎం విజయోత్సవం

**గూడూరు, మేజర్‌న్యూస్:** ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో బిజెపి ఘన విజయంపై గిద్దలూరు మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో విజయోత్సవం నిర్వహించారు. శనివారం ఉదయం బిజెవైఎం అధికార ప్రతినిధి మనోజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజాపాలనకు ఢిల్లీలో పట్టం కట్టి బిజెపిని గెలిపించిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. 27 సంవత్సరాల తర్వాత మళ్లీ ఢిల్లీ గడ్డమీద బీజేపీ జెండా రెపరెపలాడిందని, ఆమ్ ఆద్మీ పార్టీ కాంగ్రెస్ పార్టీలు చిత్తుగా ఓడిపోయాయని ప్రజలు నీతికి నిజాయితీకి ఓటు వేసి బిజెపిని గెలిపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి, బీజేవైఎం నగర అధ్యక్షుడు శివశంకర్ మరియు బీజేవైఎం కార్యకర్తలు పాపయ్య నవీన్ కిరణ్ ప్రదీప్ మహేష్ రాజు అరవింద్ పాల్గొన్నారు.



# గ్రామాల్లో మౌలిక సదుపాయాలు రూపకల్పనే ధ్యేయం

### టీడీపీ మండల అధ్యక్షుడు చిట్టిబాబు



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు రూపకల్పనే తమ ధ్యేయమని టిడిపి మండల అధ్యక్షుడు చిట్టిబాబు శనివారం అన్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదు పాయాలైన త్రాగునీరు పారిశుధ్యం విద్యుత్ దీపాలు సిసి రోడ్లు సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

# పోలీస్ స్టేషన్ తనిఖీచేసిన డీఎస్పీ

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు పోలీస్ స్టేషన్‌ను శనివారం గూడూరు డిఎస్పి గీత ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాకాడు పోలీస్ స్టేషన్ లోని రికార్డులను పరిశీలించారు, అలాగే మండలంలోని క్రైమ్ ట్రాఫిక్ తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు, గతంలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన నూతన పోలిస్టేషన్ భవనమును కూడా డి.ఎస్.పి గీత పరిశీలించారు,



నూతన భవనం శిథిల వ్యవస్థకు గల కారణాలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట వాకాడు సీఐ హుస్సేన్ భాష, ఎస్సై నాగబాబు సిబ్బంది ఉన్నారు.

# మంచి పుస్తకం ఒక మంచి స్నేహితుడి వంటిది

(మొదటిపేజీ తరువాయి)

వివిధ రాష్ట్రాల నుండి 70 స్టాళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ ఆదివారం పుస్తక ప్రదర్శన ముగియనుందని ప్రతిరోజు సాయంత్రం సంగీత సాహిత్య కార్యక్రమాలు ఏర్పాటు చేశామని భారతీయ విద్యాభవన్ డైరెక్టర్ పుస్తక ప్రదర్శన నిర్వాహకులు డాక్టర్ సత్యనారాయణ రాజు, అసోసియేట్ సెక్రటరీ దక్షిణామూర్తి కమిటీ సభ్యులు యుగంధర్ రాజు కలెక్టర్‌కు వివరించారు. పలువురు సాహిత్య పుస్తక అభిమానులు కలెక్టర్ తో మాట్లాడుతూ సదరు పుస్తక ప్రదర్శన చాలా ఉపయోగకరంగా ఉన్నాయని, పుస్తక ప్రదర్శన ప్రాంగణంలో చేపట్టిన పలు సాహిత్య, సంగీత కార్యక్రమాలు



సందర్శకులను ఎంతగానో అలరిస్తున్నాయన్నారు.

# కోర్టు భవనాలు, జడ్జిల నివాస భవన సముదాయాలు ప్రారంభం





(మొదటిపేజీ తరువాయి)

వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ.భీమారావ్, తిరుపతి మూడవ అదనపు జిల్లా జడ్జి గురునాథ్, చిత్తూరు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్.పి.డి వెన్నెల, డిఎల్ఎస్ఏ సెక్రటరీ భారతి, పలమనేరు సివిల్ జడ్జి ఆది నారాయణ,సివిల్ జడ్జి లిఖిత, స్పెషల్ మెజిస్ట్రేట్ రాధమ్మ,పలమనేరు ఆర్‌డిఓ భవానీ, ఏపీ బార్ కౌన్సిల్ చైర్మన్ నల్లారి ద్వారకనాథ రెడ్డి, పలమనేరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్ష్మీపతి, న్యాయ వాదులు ఎల్ భాస్కర్, లోకేష్, లక్ష్మణ్, చంద్రశేఖర్, బర్కత్, అశోక్, షరీఫ్, రెడ్డప్ప, కుప్ప రాజులు, గిరీష్, రంజిత్ షా, ప్రసాద్, మోహిద్దీన్, ఇక్బాల్, ఆంజనేయులు, కవితా రాణి, చంగల్ రాయలు, డీఎస్పీ ప్రభాకర్, ఇంటిలిజెంట్ సిఐలు భాస్కర్, నరసింహా రాజు, ప్రసాద్, రాంభూపాల్, ఎస్సై స్వర్ణ తేజ పాల్గొన్నారు.

# ఉర్దూ పాఠశాలల భద్రతపై చర్యలు తీసుకోండి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఉర్దూ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల భద్రతపై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల సలహాదారు షరీఫ్ సాహెబ్‌ని శనివారం రూటా జిల్లా అధ్యక్షులు మునీర్ అహ్మద్ కలసి వినతి పత్రాన్ని సమర్పించారు. మునీర్ సాహెబ్ మీడియాతో మాట్లాడుతూ ఉర్దూపాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను, ఉర్దూ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాల భద్రత తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ షరీఫ్‌సాహెబ్ సలహాదారులు కలిసిన వినతి పత్రం సమర్పించామన్నారు. ఇందుకు స్పందించిన రాష్ట్ర సలహాదారు సంబంధిత సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ 257 జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్తార్ అహ్మద్, అంజుమాన్ సభ్యులు అబ్దుల్ ఘని పాల్గొన్నారు.



# బీజేపీ విజయంపై సంబరాలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ఢిల్లీలో బిజెపి పార్టీ విజయం సాధించడం పట్ల వెదురు కుప్పం మండలంలోని బిజెపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఢిల్లీ గడ్డపై కాషాయపు జెండా ఎగరవేసిన ప్రధాని మోడీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బోడి రెడ్డి అశోక్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పాముల శేషాద్రి కుమార్, మాజీ మండల అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, నాయకులు విజయ్ కుమార్, మోహన్ రెడ్డి, మాధవరెడ్డి పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టిన ఢిల్లీ ప్రజలు

### బీజేపీ కోట మండలం మాజీ అధ్యక్షులు సారంగం రమేష్ బాబు

**వాకాడు/కోట, మేజర్‌న్యూస్:** ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో ఢిల్లీ ప్రజలు భారతీయ జనతా పార్టీకి అఖండ విజయం సాధించి పెట్టడం పట్ల కోట మండలం భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు సారంగ రమేష్ బాబు హర్షం వ్యక్తం చేశారు. కోట పట్టణంలో ఆయన మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ 48 స్థానాలు సాధించి 27 సంవత్సరాలు తరువాత ఢిల్లీ పీఠాన్ని కైవసం చేసుందన్నారు. గత 12 సంవత్సరాలగా అధికారంలో ఉన్న ఆప్ పార్టీ, మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఢిల్లీని భ్రష్టు పట్టించారన్నారు.

అవినీతి కుంభకోణాలను మునిగి పోయిన ఆప్ పార్టీని ఢిల్లీ ప్రజలు తిరస్కరించాల న్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ దేశాన్ని



అభివృద్ధి పథంలో నడపడమే కాకుండా అవినీతి రహిత పాలన అందించడం చూసిన ఢిల్లీ ప్రజలు బిజెపికి పట్టం కట్టారన్నారు. బీజేపీ పాలిత ప్రాంతాల్లో కూడా అవినీతి రహిత, డబుల్ ఇంజన్ సర్కార్ ఉండడం వల్ల ఈ రాష్ట్రాలన్నీ అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయన్నారు. ఎన్నికలతో ఢిల్లీ ప్రజలకు ఆప్ నుంచి విముక్తి తొలగించిందన్నారు. కేంద్రంలోనూ ఢిల్లీలోనూ భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం వల్ల నయా ఢిల్లీ అభివృద్ధి పథంలో నడవబోతుందన్నారు.

## అభివృద్ధి ప్రధాని నరేంద్ర మోడీతోనే సాధ్యం : దయాకర్

**గూడూరు, మేజర్‌న్యూస్:** భారతదేశం అభివృద్ధి చెందాలంటే ప్రధాని నరేంద్ర మోడీతోనే సాధ్యమవుతుందని గూడూరు అర్బన్ మండల బీజేపీ అధ్యక్షులు కె.దయాకర్ పేర్కొన్నారు. శనివారం గూడూరు పట్టణం టవర్‌క్లాక్ సెంటర్లో అర్బన్ మండల పార్టీ బిజెపి అధ్యక్షుడు ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి ఢిల్లీలో బిజెపి విజయకేతనం ఎగరేసిన సందర్భాన్ని పురస్కరించుకొని విజయోత్సవ సంబరాలును నిర్వహించారు. అధ్యక్షులు దయాకర్ మాట్లాడుతూ 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో బిజెపి అధికారంలోకి రావడం దేశ ప్రధాని నరేంద్ర మోడీ రూపొందించిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కారణమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజి అధ్యక్షులు బాలకృష్ణనాయుడు, నాయకులు బల్లి ప్రభాకర్ రావు జీవీ నాయుడు గుమ్మడి శ్రీనివాస్ సిహెచ్ శివ డాక్టర్ మహేష్ బాలామణి నిరంజన్, పవన్ కుమార్ మణికంఠ సాయి దినేష్, ప్రకాష్, శ్రీను వెంకటేష్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఢిల్లీలో భాజపా విజయంపై సంబరాలు

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడంపై చిట్టమూరు భాజాపా నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఆ పార్టీ మండల అధ్యక్షులు దువ్వూరు శరత్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టారు. దేశ రాజధానిలో భాజపా విజయంపై హర్షం వ్యక్తం చేసిన నాయకులు డబల్ ఇంజన్ సర్కార్‌తో దేశ రాజధాని మరింత అభివృద్ధి చెందుతున్నారు. దేశంలో భాజపా తిరుగు లేని మెజారిటీతో అన్ని రాష్ట్రాల్లో అధికారం కైవసం చేసుకోవడం మోడీ పాలనకు నిదర్శనమన్నారు. దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపిస్తున్న మోడీ నాయకత్వంలో మరిన్ని రాష్ట్రాల్లో భాజపా విజయం సాధించడం ఖాయమన్నారు.



## వెంకటేశ్వర స్వామి మాలధారణ భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** ప్రగతి సేవా సంస్థ, గూడూరు ఆధ్వర్యంలో శనివారం యమహా షోరూం అధినేత యమహా సుబ్రహ్మణ్యం సహకారంతో గత 24 సంవత్సరములుగా నెల్లూరు నుంచి సంవత్సరంలో రెండు సార్లు తిరుమల కొండకు పాదయాత్ర చేసి కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి దర్శనభాగ్యం చేసుకొని ఈ 25వ సంవత్సరం (సిల్వర్ జూబ్లీ) కూడా 60మంది భక్తులు పాదయాత్రగా తిరుమల దర్శనానికి వెళ్తున్న ఈ భక్తులకు శుక్రవార రాత్రి 8 గంటలకు అన్న ప్రసాదాలు ఏర్పాటు చేశారు. అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ 25సంవత్సరాల నుంచి నిర్విరామంగా పాదయాత్ర చేస్తున్న వీరికి కలియుగ ప్రత్యక్ష దైవం ఆ వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఉండాలని తమ వంతుగా ప్రగతి సేవా సంస్థ భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని. క్షేమంగా స్వామి వారిని దర్శించుకోవాలని కోరుకుంటున్నాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ సుబ్రహ్మణ్యం, ట్రెజరర్ కాటూరి శ్రీనివాసులు, ప్రగతి కుటుంబ సభ్యులు పోతిరెడ్డి పెంచలయ్య, డిష్ నాగరాజు, ప్రసాద్ భక్తులు పాల్గొన్నారు.



## నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో సర్క్యూట్ క్లబ్ ఈవెంట్

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** నారాయణ ఇంజనీరింగ్ కళాశాల గూడూరు లో సర్క్యూట్ క్లబ్ ఈవెంట్‌ను శనివారం నిర్వాహించారు. ఈ సర్క్యూట్ క్లబ్ ఈవెంట్ లో పోస్టర్ ప్రదర్శన, క్విజ్ పోటీలు నిర్వాహించారు. ఈ పోటీలలో గూడూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ విభాగాలకు చెందిన విద్యార్థులు 400 మంది పాల్గొన్నారు. ఈ సర్క్యూట్ క్లబ్ ఈవెంట్ గురించీ ఈసీఈ విభాగ అధిపతి డాక్టర్ వై నీరజ మాట్లాడుతు సర్క్యూట్ క్లబ్ ప్రోగ్రామ్ను హోస్ట్ చేయడానికి మేము సంతోషిస్తున్నాము. ఇది కొత్త ఆవిష్కరణలను నడిపించడానికి, శక్తివంతమైన సమాజాన్ని పెంపొందించడానికి ప్రతిబింబించే ఈవెంట్ అని, విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాల పట్ల అవగాహన పెంచుకోని వివి ధ పోటీ పరీక్షలు రాసి ఉన్నత స్థాయి కి చేరాలని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డా.వి.రవిప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డా.జెవి.భాస్కర్ మాట్లాడుతు విద్యార్థులను అభినందిస్తు పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, సర్క్యూట్ క్లబ్ కోఆర్డినేటర్ రవిరామన్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంధి పాల్గొన్నారు.



## ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు: ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధికి కట్టుబడి ఉందని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం ఉదయం పార్టీ కార్యాలయలంఓ ప్రజా విజ్ఞప్తుల దినం సందర్భంగా నియోజకవర్గంలోని ప్రజల సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలకు కట్టుబడి ఉందని తెలిపారు. పేదలకు రూ.4వేలు పింఛను వచ్చిన వెంటనే అమలు చేయగా త్వరలో ఉచిత ప్రయాణ వసతి అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో అడ్డగోలుగా చేపిన వ్యవహారాలను చక్కబెట్టేందుకు సమయం వృధా అవుతున్నట్లు తెలిపారు. పేదల భూములు అక్రమంగా దోచుకునే ప్రయత్నంలో చేసిన రీసర్వే, 22-ఎ సవరణ తదితర వ్యవహారాలను చక్కదిద్ది పేదలకు అనుకూలమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పేదల భూములు ఆక్రమించుకున్నా, చట్ట ప్రకారం కొనుగోలు చేయక పోయినా కఠిన చర్యలు తప్పవన్నారు. నియోజకవర్గ కేంద్రంలో తానెప్పుడూ అందుబాటులో ఉంటానని సమస్యలపై ఎపుడు కలిసినా స్పందించి చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేస్తే తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు జోరందుకున్నాయన్నారు. సిమెంట్ రహదారులు, మురుగు కాలువల నిర్మాణం, రైతలుకు అందుబాటులో ఎరువులు ఉంచినట్లు తెలిపారు. త్వరలో కొత్త రేషన్ కార్డులు, పక్కాగృహాలు, ఇళ్ల స్థలాలు, పింఛన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండాల అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనగా భీష్మ ఏకాదశి

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలో అలాగనాథ స్వామి ఆలయంలో భీష్మ ఏకాదశి పురస్కరించుకొని శనివారం వేద పండితుల నడుమ ప్రత్యేక పూజ నిర్వహించారు. విశిష్ట పర్వం రాజ్యాధికారాన్ని స్వచ్ఛందంగా వదులుకున్న భీష్ముడు ఇచ్ఛా మరణాన్ని వరంగా పొందాడు. వాత్సల్యం, భగవత్ భక్తి మూర్తీభవించిన కరుణామృత సింధువు భీష్ముడు. జగతికి విష్ణుసహస్రనామ స్తోత్రాన్ని అందించాడు. ఉత్తరాయణ పుణ్యకాలంలో తనువు చాలించాడు. అష్టవసువుల్లో ఒకనిగా భీష్ముడు సదాపూజనీయుడు. భీష్మ ఏకాదశినాడు భీష్మునికి తిలతర్పణాలు వదులుతారు. అలా చేస్తే సంతానం కలుగుతుందని, చేసిన పాపాలు నశిస్తాయని ఓ నమ్మకం. భీష్ముడు తన బ్రహ్మచర్య వ్రతంతో, త్యాగనిరతితో లోకప్రసిద్ధిని పొందాడు. విష్ణు సహస్ర నామాన్ని జగత్తుకు అందించాడు. అందరికీ ఆచార్యుడయ్యాడు. అష్టవసువులలో చివరివాడైన ఆయన పేరుతో జరుపుకునే భీష్మ ఏకాదశి పరమ పవిత్రమైనది. ఈ ఏకాదశినాడు విష్ణుపూజ, ఉపవాస నియమాదుల ఆచరణతో పాటుగా భీష్మ పితామహుని కూడా అర్చించాలి. భీష్మ స్తవాన్ని చదువుతారు. శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్రాన్ని పారాయణం చేస్తారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు భక్తులకు తీర్థప్రసాదాలను పంచి పెట్టారు.



## డిప్యూటీ సీఎం ఆరోగ్యం కోసం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ వ్యవస్థాపకులు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ఆ పార్టీ నాయకులు సయ్యద్ నయం ఆధ్వర్యంలో స్థానిక జనాబ్ హజరత్ సయ్యదోషిమ్ హుస్సేని జాఫర్ మస్తాన్ ఔలియా వారి దర్గాలో శనివారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సయ్యద్ నయం మాట్లాడుతూ తమ నేత నాలుగు రోజుల నుండి వైరల్ ఫీవర్‌తో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నారని అన్నారు ఆయన త్వరగా కోలుకుని యధావిధిగా రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు నియోజవర్గ చిరంజీవి యువత అధ్యక్షుడు జనసేన పార్టీ నాయకులు సయ్యద్ నయం, మళ్లీ గోల్డ్ హసీన్, సూర్య, తేజ పాల్గొన్నారు.



## వేసవి దృష్ట్యా తాగునీరు సమస్య లేకుండా చేయాలి

### ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు

**గూడూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో వేసవి వచ్చే లోగా నీటి సమస్య తలెత్తకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలపై ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగ చంద్రశేఖర్ పరిశీలించారు. శనివారం పట్టణంలోని పలు ఓవర్ హెడ్ ట్యాంకులను నాయకులతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా పట్టణంలోని వాలయా నందపురం, మాలవ్యనగర్, మాయాబజార్, దూడల కాలువ ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఓవర్ హెడ్ ట్యాంక్‌లలో కొన్ని పూర్తిగా దెబ్బతిని వున్నాయని, వాటి స్థానంలోనే కొత్తవి నిర్మించాలని, మిగిలిన వాటికి త్వరితగతిన మరమత్తులు చేయాలన్నారు. అలాగే రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ట్యాంకు లకు మరమ్మత్తులు చేయడంతో పాటు, శిథిలావస్థలో ఉన్న వాటిలో కొత్త ట్యాంకులు నిర్మించేందుకు సంబంధిత శాఖ అధికారులతో పాటు ఎమ్మెల్యే సునీల్ కుమార్‌కు విజ్ఞప్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పిఓసి కె.మోహన్, పట్టణ కార్యదర్శి సాయికిరణ్, సనత్, వంశీ కృష్ణ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# రెండు బీసీ కార్పొరేషన్ యూనిట్లు గ్రౌండింగయ్యేలా చర్యలు

## - రాష్ట్ర బీసీ శాఖ మంత్రి సవిత

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మరో రెండునెలల్లో ముగియనుందని, ఆలోగా బీసీ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో అందజేస్తున్న స్వయం ఉపాధి పథకాల లబ్ధిదారులను ఎంపిక చేసి, యూనిట్లు గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. శనివారం తిరుపతిలో పద్మావతి గెస్ట్ హౌస్ లో జిల్లా బీసీ కార్పొరేషన్, చేనేత, జౌళిశాఖాధికారులతో మంత్రి సవిత సమీక్షా సమావేశం నిర్వహించారు. బీసీలను ఆర్థికంగా పైచేయి సాధించడానికి సీఎం చంద్రబాబునాయుడు బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఇందుకోసం పాడి, గొర్రెలు, మేకల పెంపకం యూనిట్లు, మహిళలకు



కుట్టుమిషన్లతో పాటు ఈవెంట్ మేనేజ్ మెంట్ నిర్వహణపై ఆర్థిక సాయమందించనున్నట్లు తెలిపారు. జనరిక్ మెడికల్ షాపుల ఏర్పాటుకు కూడా ఆర్థిక సాయమందిస్తున్నామన్నారు. అన్నికుల వృత్తులవారికి ఆర్థిక భరోసా కలిగించేలా యూనిట్లఏర్పాటుకు సబ్సిడీతో కూడిన రుణాలు అందజేస్తున్నామన్నారు. బీసీ స్వయంఉపాధి యూనిట్ల దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 12వ తేదీ వరకూ పొడిగించిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. రాబోయే రెండు నెలల కాలంలో జిల్లాలో నిర్దేశించిన లక్ష్యం మేరకు అన్ని యూనిట్లు గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపికలో అర్హులకే ప్రాధాన్యమివ్వాలన్నారు. యూనిట్ల ఏర్పాటు ఇబ్బందులు రాకుండా జిల్లా స్థాయి బ్యాంకు అధికారులతో సమన్వయం చేసుకోవాలని బీసీ కార్పొరేషన్ అధికారులకు మంత్రి దిశా నిర్దేశం చేశారు. ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ఆధ్వర్యంలో యూనిట్ల నిర్వహణపై మంత్రి ఆరా తీశారు.

**చేనేతకు పెద్దపీట...**

జిల్లాలో చేనేత వస్త్రాల విక్రయాలకు తీసుకుంటున్న చర్యల గురించి చేనేత, జౌళి శాఖాధికారులను మంత్రి సవిత అడిగి తెలుసుకున్నారు. సీఎం చంద్రబాబు చేనేత పరిశ్రమకు పెద్ద పీట వేస్తున్నారన్నారు. రాష్ట్రంలో వీవర్ శాలలు, టెక్స్ టైల్స్ పార్కులతో చేనేత క్లస్టర్లు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. నేతన్నలకు 365 రోజులూ పనికల్పించడమే సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ధ్యేయమన్నారు. దీనిలో భాగంగానే చేనేతరంగానికి ఆర్థిక పరిపుష్టి కలిగేలా నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. నూతన టెక్స్ టైల్స్ పాలసీ తీసుకొచ్చామన్నారు. పలు రాయితీలు నేతన్నలకు అందిస్తున్నామన్నారు. ఈ సమీక్షాసమావేశంలో బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీదేవి, చేనేత జౌళి శాఖ ఏడీ పి.వరప్రసాద్, ఆప్కో జిల్లా మార్కెటింగ్ అధికారి కోటేశ్వరరావు, ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ఏడీ వెంకట్రావు, లేపాక్షి మేనేజర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## గోయాజ్ వెండి ఆభరణాల స్టోర్‌ను

# ప్రారంభించిన సినీనటి మీనాక్షి చౌదరి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలోని వివి మహల్ రోడ్ నందు శనివారం వెండి ఆభరణాల స్టోర్ ను సినీనటి మీనాక్షి చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోయాజ్ స్టోర్ నందు టెంపుల్ జ్యువలరీ కలెక్షన్, డైమండ్ కలెక్షన్, విక్టోరియా కలెక్షన్, సిల్వర్ కలెక్షన్ కస్టమర్లకు సరసమైన ధరలకు అందుబాటులో ఉన్నాయని ఈ స్టోర్ ప్రారంభోత్సవానికి రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. గోయాజ్ స్టోర్ మేనేజర్ మాట్లాడుతూ సౌత్ ఇండియాలో 8వ బ్రాంచిగా తిరుపతిలో ప్రారంభించామని, ప్రారంభోత్సవం ఆఫర్



సందర్భంగా ఈనెల 16 వరకు రూ.25 వేలు, రూ. 50 వేలు, లక్ష రూపాయల కొనుగులపై కొన్ని ఆఫర్లు ఉన్నాయన్నారు. మా స్టోర్ నందు రెండు వేల రూపాయల నుండి లక్ష రూపాయల వరకు అందమైన సిల్వర్ కలెక్షన్ జ్యువెలర్స్ కలదు అన్నారు.

## శివయ్య సేవలో తిరుమంగళం శ్రీ గణేష్ స్వామి

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** తమిళనాడు రాష్ట్రం తిరుమంగళం చిదంబరేశ్వర ఆలయం ఆదినా శ్రీ గణేష్ స్వామి తల్లి జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనార్థం విచ్చేశారు. గణేష్ స్వామిని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్ల శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి బాలకృష్ణయ్య, అంబిలి స్వామి, జీవ. స్వామి శిష్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే డాక్టర్ థామస్‌కు ఎమ్మెల కోనేటి ఆదిమూలం అభినందనలు

**- ఎమ్మెల్యే థామస్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో ఆదిమూలం**

**- స్విమ్స్ లో చికిత్స పొందుతున్న టిడిపి నేతలకు ఎమ్మెల్యే పరామర్శ**



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** తిరుపతిలో పలు కార్యక్రమాలలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొని బిజీ బిజీగా గడిపారు. గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తిరుపతిలో నూతనంగా ఆస్పత్రిని నిర్మించి శనివారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం డాక్టర్ థామస్ కు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. అక్కడ నుండి స్విమ్స్ ఆస్పత్రికి చేరుకొని అనారోగ్యంతో చికిత్స పొందుతున్న నారాయణవనంకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ధర్మలింగంను ప్రరామర్శించారు. అలాగే బుచ్చినాయుడు కండ్రిగ మండలానికి చెందిన మరో టిడిపి నేతను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిమ్స్ వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని, బాధితులు త్వరగా కోలుకునేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు.



## వైభవంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల గ్రామ ఉత్సవం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో భీష్మ ఏకాదశి సందర్భంగా శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి గ్రామోత్సవాన్ని కనులు పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపర్డెంట్ అండ్ సి.ఎస్.ఓ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్. ఆలయ అధికారులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## వెటర్నరీ వైద్య విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి

**- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయూష్ వైద్య విద్యార్థులకు అందజేస్తున్న మాదిరిగా తమకూ స్టయిఫండ్ ఇచ్చేలా కృషిచేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవితను ఏపీ వెటర్నరీ స్టూడెంట్స్, గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. శనివారం బీసీ సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులపై సమీక్షించడానికి వచ్చిన మంత్రి సవితను నగరంలోని పద్మావతి గెస్ట్ హౌస్‌లో వెటర్నరీ వైద్య విద్యార్థులు కలిసి వినతి పత్రమందజేశారు. ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయూష్ వైద్య విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఎత్తున స్టయిఫండ్ పెంచి ఇస్తోందన్నారు. వారి మాదిరిగానే తమకూ స్టయిఫండ్ వచ్చేలా కృషి చేయాలని, ఈ విషయం సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లాలని వారు మంత్రిని కోరారు. అనంతరం పలు సమస్యల పరిష్కరించాలని కోరుతూ మంత్రికి వినతి పత్రమందజేశారు. రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధిలో తమ పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. దీనిపై మంత్రి సవిత స్పందిస్తూ, వెటర్నరీ వైద్య విద్యార్థుల సమస్యలను సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ వెటర్నరీ స్టూడెంట్స్, గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ప్రతినిధులు పి.నష్వర్ ఖాన్, కేవీ ధర్మతేజ, ఎం.గుణ కౌశిక్, లోకేశ్ సాయి, రమేశ్, జితేంద్రనాయుడు పాల్గొన్నారు.

## రోబోటిక్ 25 పోటీల్లో విజయదుందబి మోగించిన

# బృందావన్ పాఠశాల విద్యార్థులు

**- బృందావన్ పాఠశాల కరెస్పాండెంట్ శైలజ కుమారి**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రముఖ అంతర్జాతీయ స్వయం ప్రతిపత్తి కలిగిన విఐటి విద్యాసంస్థ ఆధ్వర్యంలో చెన్నై నగరంలో నిర్వహించిన ఆరవ జాతీయస్థాయి రొబోటిక్ పోటీలలో చిత్తూరు నందుగల ప్రముఖ పాఠశాల అయిన బృందావన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నుంచి 68మంది విద్యార్థులు పాల్గొనడం జరిగినదని బృందావన్ పాఠశాల కరెస్పాండెంట్ శైలజ కుమారి శనివారం ఓ ప్రకటనలో తెలియజేశారు. పోటీలలో పాల్గొన్న వారిలో 31 మంది విద్యార్థులు విజేతలగా నిలిచి బహుమతులు సాధించారన్నారు . ఈ సమావేశానికి డాక్టర్ .సి సైలేంద్రబాబు, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ "హెడ్ అఫ్ పోలీస్ ఫోర్స్ "ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి అభినందించడం జరిగినదనితెలిపారు.




ప్రతి రోబోటికు25 పోటీలలో మా పాఠశాల విద్యార్థులు వారి ప్రతిభను కనబరచి రోబోటిక పోటీలలో బహుమతులను పొందడం మాకెంతో ఆనందదాయకంగా ఉన్నది అని పాఠశాల వ్యవస్థాపకులు శైలజ కుమారి విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# ఈతరం గుర్తించుకోవాల్సిన అవసరం ఉంది: ఎమ్మెల్యే పాశిం

**గూడూరు, మేజర్‌న్యూస్:** మహనీయుల త్యాగాలను ఈ తరం కూడ గుర్తించు కోవల్సిన ఆవశ్యకత ఉందని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం ఉదయం స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులు సమరయోధుల చిత్ర పటాల ప్రదర్శన ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గూడూరు పట్టణంలోని దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాలలో ప్రముఖ చరిత్రకారులు సయ్యద్ నశీర్ అహ్మద్ సౌజన్యంతో ఫ్రీడమ్ ఫైటర్స్ ఎక్స్పో నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి ప్రదర్శనలకు కళాశాల వేదిక కావడం ఆనందంగా ఉందని అన్నారు. చరిత్ర మరిచి పోతున్న ఈ తరం యువతకు ఇలాంటి ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. మన దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులను గుర్తుపెట్టుకుని వారు చూపిన మార్గంలో యువత నడవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, అబ్దుల్ రహీమ్, రియాజ్ అహ్మద్, నాశిన భాస్కర్, పలు ముస్లిం సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.







## తిరుమలలో అదనపు ఈఓ ఆకస్మిక తనిఖీ

**తిరుమల మేజర్‌న్యూస్:** తిరుమలలో అదనపు ఈవో వెంకయ్య చౌదరి శనివారం సాయంత్రం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా లడ్డూ కౌంటర్లు, అగర్బత్తీల స్టాల్స్‌ను సందర్శించి విక్రయాలను పరిశీలించారు. అనంతరం బూందీ పోటును పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ ప్రజలు బీజేపీకి పట్టం కట్టారు

### – ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర నాయుడు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, దేశఅభివృద్ధికి తీసుకుంటున్న నిర్ణయాలను హర్షించిన ఢిల్లీ ప్రజలు, బిజెపికి భారీ విజయాన్ని కట్టబెట్టారని చిత్తూరు జిల్లా బిజెపి నాయకులు కొనియాడారు. శనివారం నగరంలోని స్థానిక గాంధీ విగ్రహం వద్ద ఢిల్లీలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో బిజెపి ప్రభుత్వం సాధించిన ఘనవిజయానికి బాణాసంచాను పేల్చి, మిఠాయిలను పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, బిజెపి సీనియర్ నాయకులు కొల్లా చిట్టిబాబు మాట్లాడుతూ, గత 25 సంవత్సరాలు పైగా, అటు కాంగ్రెస్ ఇటు ఆప్ పార్టీల పాలనపట్ల విసిగి,డబల్ ఇంజన్ సర్కార్ బిజెపికి అధికారం కట్టబెట్టారని పేర్కొన్నారు. అవినీతికి చరమగీతం పాడారని, అన్నా హజారే స్ఫూర్తితో అవినీతి రహిత బిజెపి పాలనకు ప్రజల ముగ్గు చూపారని, జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు తెలిపారు. అవినీతిని నిర్మూలిస్తామని అధికారంలోకి వచ్చిన కేజ్రీవాల్, అన్ని రకాల స్కాంలకు పాల్పడ్డారని అందుకే ప్రజలు మోడీ పాలనకు మొగ్గు చూపారని, బిజెపి సీనియర్ నాయకుడు చిట్టిబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ దుర్గా రామకృష్ణ, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ సి బాబు, బీజేవైఎం రాష్ట్ర నాయకులు దామోదర్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ మోహన్ నాయుడు, సెంట్రల్ మండల అధ్యక్షులు జి.షణ్ముగం, ఎస్సీ మోర్చా జిల్లా రవికుమార్, రామభద్ర, మైనార్టీ సెల్ నాయకులు సంషీర్ భాషా, రెడ్డి మస్తాన్, ఐరాల మండల అధ్యక్షులు కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# మద్యం టెండర్లలో అగ్రవర్ణాల జోక్యాన్ని అరికట్టండి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఈడిగ గౌడ కులస్తులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించిన మద్యం షాపుల టెండర్లలో అగ్రవర్ణాలు వారు జోక్యం చేసుకుంటున్నారని, దీన్ని అరికట్టాలని ఈడిగ గౌడ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గౌడ ఈడిగ సంఘం జిల్లా నాయకులు శనివారం రాత్రి నగరంలోని సీఎం కళ్యాణమండపం సమీపంలో గల జిల్లా ఈడిగ గౌడ సంఘం కార్యాలయంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కృష్ణమూర్తిగౌడ్, సంఘం రాష్ట్ర కార్యదర్శి బుస్సా నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ .... పేద, బడుగు, బలహీన వర్గాలైన ఈడిగ గౌడ్ కులస్తులకు 10 శాతం మద్యం షాపులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందన్నారు. సంబంధించిన షాపులకు కల్లుగీత కార్మికులైన ఈడిగ గౌడ్ కులస్తులు మాత్రమే టెండర్లు దాఖలు చేయాల్సి ఉందని పేర్కొన్నారు. అయితే జిల్లాకు రిజర్వేషన్ ప్రాతిపదికన కేటాయించిన 10 షాపులలో దాదాపు 50 శాతం మంది అగ్ర కులస్తులు జోక్యం చేసుకొని తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలను సృష్టించి పలువురు నిరక్షరాస్యులైన గౌడ ఈడిగ కులస్తులచే టెండర్లు దాఖలు చేయించారని ఆరోపించారు. దీంతో కూటమి ప్రభుత్వ ఆశయం నీరుగారిపోతుందని వాపోయారు. ఇకనైనా జిల్లా కలెక్టర్



తక్షణమే స్పందించి బినామీ పేర్లతో దాఖలు చేయించిన టెండర్లను రద్దు చేయించాలని కోరారు. అదే విధంగా జిల్లాలోని కూటమి ప్రజా ప్రతినిధులు సైతం ప్రత్యేక చొరవ తీసుకుని సంబంధిత బినామీ టెండర్లను రద్దు చేయించి, ఈడిగ గౌడ కులస్తులకు బాసటగా నిలవాలని వారు కోరారు. కాగా ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల గోపి గౌడ్, సీనియర్ నాయకులు అట్లూరి శ్రీనివాసులు గౌడ్, మహేంద్రగౌడ్, నీరజాక్షులుగౌడ్, త్యాగరాజు గౌడ్, జనార్దన్ గౌడ్, దీనదయాల్ గౌడ్, మురళిగౌడ్, వరదయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఏపీ బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారిని ఏపీ బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# ప్రజా సమస్యల పురస్కార మే ప్రభుత్వ లక్ష్యం

### : ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** పట్టణ ప్రాంతంలో ఉన్న తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన ప్రజాసమస్యల పరిస్కార సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అథిలుగా ఎమ్మెల్యే డా ఎన్ విజయ శ్రీ పాల్గొన్నారు. అనంతరం ప్రజా సమస్యలు తెలుసు కొని అర్జీలు స్వేకరించారు. ఇందులో భాగంగా పట్టణ ప్రాంతంలో ని బాపూజీ కాలనీలో ఉన్న గిరిజన కులాలకు 2 ఎకరాల 50 సెంట్లు భూమి కేటా



ఇంచారని అయితే ఆక్రమణలకు గురి కావడంతో గురిజనులు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మేల్యేకి వల్లూరు శ్యామ్ ప్రసాదు, అర్జీ అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసు కొని వారి పరిస్కరించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ప్రతి శనివారం గ్రీవెన్స్ డే మీకు అందు బాటులో జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియో గించు కోవలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజక వర్గం ఇన్ చార్జ్ ఎన్. సుబ్రమణ్యం, సుధాకర్ రెడ్డి, ఎ. రమేష్, మాదవ నాయుడు, కిషోర్, సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ గెలుపుపట్ల హర్షం వ్యక్తం చేసిన కమలనాదులు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** ఢిల్లీ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 26 సంవత్సరాల తర్వాత బిజెపి గెలిచినందుకు మండలానికి చెందిన కమల నాదులు హర్షం వ్యక్తం చేశారు. తిరుపతి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎద్దల నరేంద్ర రెడ్డి ఆదేశాలు మేరకు మండలంలోని తాల్వాయిపాడు గ్రామంలోని పార్టీ కార్యాలయంలో విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఒకరికొకరు స్వీట్స్ పంచుకుంటూ బాణసంచ కాల్చి సంబరాలు చేసుకున్నారు. బిజెపి శ్రేణులు భారత ప్రధాని మోదీ నేతృత్వంలో ఢిల్లీ బిజెపి విజయ దంకా మోగించడం హర్షనీయమని జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దల నరేంద్ర రెడ్డి అన్నారు. బిజెపి గెలుపుకి ఎన్నికల ప్రచారంలో అహర్నిశలు కష్టపడిన చిన్న స్థాయి నుండి పెద్ద స్థాయి వరకు ఉన్న నాయకులకు కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గోగుతోట్టు మురళి పాల్గొన్నారు.



# వైభవంగా భక్తకన్నప్ప అభిషేకాలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీ భక్త కన్నప్ప ముక్తి చెందిన రోజు ఈ రోజే మకర మాసం మృగశిర నక్షత్రంలో భక్త కన్నప్ప ఆరు రోజులు పూజ అనంతరం మృగశిర నక్షత్రంలో భక్త కన్నప్ప ముక్తి చెందిన సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ఉన్న శ్రీ భక్త కన్నప్ప స్వామికి పలు రకాల సుగంధ పరిమళ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకించి, శ్రీ భక్తకన్నప్ప స్వామిని శోభమయంగా అలంకరించి విశేష పూజలు దీప దూప నైవేద్యాలను సమర్పించారు.

## నిరాశ్రయులకు అల్పాహారం పంపిణీ



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** పట్టణంలోని శనివారం సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమం లో నిరాశరులైన వృద్ధులకు కృపా సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధర్యంలో అల్పాహార విందును ఏర్పాటు చేశారు. ఈ విందు ఏర్పాటుకు దాతలు షేక్ బాషా,షేక్ బషీర దంపతుల సహాయ సహకారాలతో ఈ అల్పాహార విందును ఏర్పాటు చేసినట్లు ట్రస్ట్ అధ్యక్షుడు కటకం శ్రీనివాసులు తెలిపారు.ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు కటకం శ్రీనివాసులు మాట్లాడుతూ కృపా సేవా చారిటబుల్ ట్రస్ట్వారాసహకారంతో దాతల సహకారంతో పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించామని రానున్న రోజుల్లో నిరుపేదలకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో అత్తి మంజరి గోపాల్, పర్వతాల రమేష్,సాయిరాం చారిటీస్ నిర్వాహరాలు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు తమ ఇళ్లకు సిసి కెమెరాలు అమర్చుకోవాలి

**– శ్రీకాళహస్తి డిఎస్పి కే నరసింహమూర్తి**



**శ్రీకాళహస్తి. మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో సంబంధిత ప్రజలు తమతమ ఇల్లులు. షాపింగ్ లు. వ్యాపారాలు. అపార్ట్మెంట్లు దగ్గర సీసీ కెమెరాలు అమర్చు కోవాలని శ్రీకాళహస్తి డిఎస్పి కే నరసింహమూర్తి. శ్రీకాళహస్తి పట్టణం సర్కిల్ ఇన్స్పెక్టర్ డి గోపి. టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ప్రత్యేక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ వారి వారి పరిధిలో అవగాహన పెంచుకొని సహకరించాలని తెలిపారు. ప్రతి షాపు యజమాని సీసీ కెమెరాలు అమర్చి కోవాలని తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణంలో రాత్రి పదిన్నర గంటల తర్వాత షాపులు మూసివేయాలని కోరారు. శ్రీకాళహస్తి పట్టణంలో త్రిబుల్ రైడింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మద్యం త్రాగి వాహనాలు నడిపితే భారీ జరిమానా విధిస్తామని తెలిపారు. చట్టా వ్యతిరేక కార్యక్రమాలైన గంజాయి. మట్కా. జూదం. ఆన్లైన్ బెట్టింగ్ లు వంటి చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలకు యువతీ యువకులు దూరంగా ఉండాలని కోరారు. నాలుగు మాడవీ ధులలో ఆక్రమణదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారంతాటి వారే తీసివేయాలని కోరారు.

## మోడల్ స్కూల్ రీస్ట్రక్చర్‌కు అనుమతి



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** తిరుపతి అర్బన్ మండలంలో మోడల్స్ స్కూల్స్ రీస్ట్రక్చర్ చేయడానికి అనుమతి రావడం ఆనందంగా ఉందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ (మంగళం ట్రెండ్స్) ప్రధానోపాధ్యాయుడు సి.కేశవులునాయుడు హర్షం వ్యక్తంచేశారు. శనివారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. అర్బన్ మండలంలో మోడల్ స్కూల్స్ రీస్ట్రక్చర్ చేయడానికి అనుమతి కోసం తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జిల్లా ఉప విద్యాశాఖ అధికారి కె.బాలాజీ, మండలంలోని 8 సిఆర్సిహెచ్ఎంలతో కలిసి సవివరంగా వివరించి ఎమ్మెల్యే ఆమో దం పొందడం జరిగింద న్నారు. అడిగిన వెంటనే తమ విన్నపాన్ని అర్థం చేసుకుని సానుకూ లంగా స్పందించినందుకు హెచ్ఎం లందరి తరపున ఎమ్మెల్యేకి హృదయపూర్వక ధన్యవా దాలు తెలుపుతున్నట్లు కేశవులు నాయుడు తెలిపారు. కార్యక్రమంలో సిఆర్సిహెచ్ఎంలు వంశి రాజు, జి.మునిశేఖర్, జనార్ధన్ రెడ్డి, కృష్ణ కుమార్, ముని శారద పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగానికి అవసరమైన ఇంగ్లీష్,అలాగే కార్పొరేట్ కంపెనీలకు సంబంధించిన నైపుణ్యం (స్కిల్స్) అలాగే కంప్యూటర్ శిక్షణను 45 రోజులపాటు ఉచితంగా అందించి కార్పొరేట్ సంస్థకు పంపుతామని తిరుపతికి చెందిన శాంత స్పూర్తి సేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు లోకాచారి సురేష్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొనడానికి ఇంటర్మీడియట్ (పాస్ లేదా ఫెయిల్) చదివిన తిరుపతి,పరిసర ప్రాంతాల యువతీ యువకులు అర్హులని,18 నుండి 20 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలన్నారు.శిక్షణ కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి 9వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 1–30 గంటలకు స్థానిక తన పల్లి రోడ్డు లోని తాజ్ హోటల్ నందు హాజరు కావాలన్నారు.రిజిస్ట్రేషన్ కోసం ఆధార్ కార్డ్,పదవ తరగతి మార్క్ లిస్ట్,రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీలు,పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో పాటు వ్యక్తిగత మొబైల్ నెంబర్ సమర్పించాలన్నారు.కావున ఆసక్తి కలిగిన అభ్యర్థులు 9000469989(శాంతస్పూర్తి సేవ ఫౌండేషన్) నెంబర్ను సంప్రదించాలని సురేష్ కోరారు.

# ప్రజా సమస్యల ప్రజా వేదికకు నూతన ఒరవడికి ఎమ్మెల్యే భాను శ్రీకారం



**నగరి, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యలు ప్రజా వేదిక ఏర్పాటు చేసి ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకునే నూతన వరవడికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే భాను ప్రకాష్‌కు సిపిఐ తరపున ఆ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు. నగరి నియోజకవర్గంలో ప్రజలకు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు భూ సమస్యకాన్ని రోడ్డు సమస్యలన్నీ ఇంటి స్థలాల సమస్య తో అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఎమ్మెల్యే భాను ప్రకాష్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక పేరుతో ప్రజా సమస్యలు పైనవినతి పత్రాలను స్వీకరించి సమస్యలు పరిష్కరించే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా నగరి నియోజకవర్గంలో ఉన్న సమస్యల పైన సిపిఐ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేని కలవడం జరిగింది. విజయపురం మండలంలోని కె.వి.పురం గ్రామంలో 85 మందికి జగనన్న పేరు పైన పటాలు ఇవ్వడం జరిగింది .కానీ ఇంతవరకు వాళ్లకు ఇంటి స్థలాలు చూపించలేదని ఎమ్మెల్యే గారు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అదేవిధంగా పాతార్ కార్డులో ఉన్నటువంటి అరుంధతి వాడ లో వారికి ఇంటి జాగాలు ఎంతవరకు ఇవ్వలేదు. కాబట్టి వారికి కూడా ఇంటి స్థలాలు ఇవ్వాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది .నగరిలో పనిచే పనిచేసే శానిటేషన్ కార్మికులకు హౌసింగ్ కాలనీ ఏర్పాటు చేయాలని కోరుతూ నగరి పట్టణంలో ఉన్నటువంటి పేదలందరికీ ఆటో స్కీం కార్మికులందరికీ అర్హులైన వారికి ఇంటి స్థలాలు కేటాయించాలని ఎమ్మెల్యేని కోరడం జరిగింది. అదే విధంగా నగరి కుశస్థలి నది నందు ఇసుక అక్రమంగా విచ్చలవిడిగా ఇసుక తోడేస్తున్నారు. అదేవిధంగా అక్రమ క్వారీల పై అధికారుల పర్యవేక్షణ ఉండే విధంగా చూడాలని కోరారు . డైయింగ్ పరిశ్రమలను అరికట్టాలని స్థానిక ఎమ్మెల్యేకి వినతి పత్రం ఇవ్వడంతోపాటు పలు సమస్యలు వివరించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఆయన సాన్కులను స్పందించి సమస్యలు వీలైనంత తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య, పట్టణ కార్యదర్శి వేలన్, నాయకులు రాజేంద్ర బాషా ఏఐటియుసి నాయకులు సతీష్ రమేష్ రాజేంద్ర నాగరాజు పాల్గొన్నారు.

# రైతులకు డిజిటల్ గుర్తింపు కార్డులు



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** సెంటర్‌లో యుండు గ్రామ వ్యవసాయ సహాయకులు వారు మా యొక్క రైతులకి రైతు డిజిటల్ గుర్తింపు కార్డు ఇవ్వడం జరుగుతుంది. అని వ్యవసాయ అధికారి అపోజిట్ తెలిపారు. దీనికోసం రైతులు మీ యొక్క ఆధార్ కార్డు మరియు పట్టాదారు పాస్ బుక్, ఆధార్‌కి లింక్ అయిన ఫోన్ నెంబర్ తీసుకొని మీ యొక్క (రైతు సేవా కేంద్రం)లో ఉండే గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా పొందవచ్చు దీనికి కాల పరిమితి 28 ఫిబ్రవరి 2025 లోపల పొందగలరు. విశిష్ట గుర్తింపు సంఖ్య ఎందుకు అవసరం?(రైతు డిజిటల్ గుర్తింపు కార్డు) విశిష్ట గుర్తింపు సంఖ్య లేకపోతే మీరు ఈ పథకాలకు అర్హులు కాదు: 1) పంటల బీమా పీఎం కిసాన్ యోజన పంట నష్టపరిహారం అన్నదాత సుఖీభవ వ్యవసాయ యంత్ర పరికరాలపై రాయితీలు రైతులు వెంటనే ఈ విధంగా నమోదు చేసుకోవాలి: 1. రైతు సేవా కేంద్రం వద్దకు వెళ్లాలి. 2. మీ పేరు, ఊరు, ఆధార్ నంబర్, పట్టాదారు పాస్ బుక్కు వివరాలను అందించాలి. 3. నమోదు ప్రక్రియ పూర్తయ్యాక మీరు విశిష్ట గుర్తింపు సంఖ్య పొందుతారు. ప్రత్యామ్నాయ ఎంపిక: సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వివ రాలు చెప్పండి. ఓటీపీ ద్వారా మీ నమోదు పూర్తి చేసుకోవచ్చు. విశిష్ట గుర్తింపు సంఖ్య ఎలా భద్రంగా ఉంచాలి? ఆ సంఖ్యను ఫో న్లో సురక్షేతంగా భద్రపరచండి లేదా పేప ర్పై రాసి ఉంచండి. గుర్తింపు సంఖ్యను మరిచిపోయినా, కేంద్రానికి వెళ్లి మీ వివరాలతో తిరిగి పొందవచ్చు. ప్రయోజనాలు ఈ సంఖ్య ఉన్న రైతులకు మాత్రమే ఈ సేవలు అందుతాయి: ప్రభుత్వం అందించే పథకాలు పంటల బీమా, పంటనష్ట పరిహారం వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు వ్యవసాయ పరికరాలపై రాయితీలు రైతులందరూ వెంటనే ఫార్మర్ రిజిస్ట్రార్‌లో పేరును నమోదు చేసుకోవాలి. లేనిపక్షంలో ప్రభు త్వం అందించే పథకాల ప్రయోజనాలు పొందే అవకాశాలు కోల్పో తారు. ఈ విషయాలను ఇతర రైతులకు కూడా తెలియజేయండి, వారికి సహాయం చేయండి. దయవుంచి ఈ సమాచారాన్ని మన రైతులందరికీ చేరవేసేటట్లు గ్రామంలో ఉన్న యువతలు విద్యావేత్తలు వ్యవసాయ విధేయులు, రైతులకు తెలియజేయండని వ్యవసాయ అధికారి అపోజి తెలిపారు.




## మాజీ సర్పంచ్ వెంకటయ్యకు న్యాయం చేయాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గం కేవీబీపురం మండలం మఠం పంచాయతీ మాజీ దళిత సర్పంచి కలపాటి వెంకటయ్యకు న్యాయం చేయకుంటే ఈ నెల 17న మఠంను ముట్టడిస్తామని శ్రీకాళహస్తి దళిత సంఘాలు నాయకులు హెచ్చరించారు. వెంకటయ్య దంపతులపై దాడి చేసిన పెత్తందారులపై వెంటనే అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో శనివారం దళిత సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చిన్నం కాళయ్య మాట్లాడుతూ మఠం ఘటన అంటరానితనానికీ, కుల వివక్షతకు నిలువెత్తు నిదర్శన మన్నారు. వెంకటయ్యకు ప్రభుత్వం భూమిపై సర్వ హక్కులూ కల్పించినా కూడా అగ్రకులానికి చెందిన గల్లా సురేంద్ర కుటుంబం దాడి చేయడం వెనక రెవెన్యూ, పోలీసు వ్యవస్థల వైఫల్యం ఉందని విమర్శించారు. వెంకటయ్యపై దాడి జరిగి నాలుగు రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు కేసు ఎందుకు నమోదు కాలేదని ప్రశ్నించారు. వెంకటయ్యపై దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి, వారం రోజుల్లోగా భూమి అప్పజెప్పకుంటే ఈనెల 17న మఠం గ్రామాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కేవీపీఎస్ జిల్లా నాయకులు అంగేరి పుల్లయ్య, దాసరి జనార్ధన్, జైభీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్, యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షులు చందమామల కోటయ్య, కాంగ్రెస్ నాయకులు కూలి రవి, నాయకులు గంధం మణి, పెనగడం గురవయ్య, చారులత, రాధమ్మ, రంగయ్య, బాధితులు వెంకటయ్య, పెంచలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గుండెనొప్పి బాధితులకు కొండంత భరోసా

**- జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి నగరి జ్యోతి నాయుడు**



**నగరి, మేజర్‌న్యూస్:** ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వము మద్దతుగా నిలిచి అఖండ విజయంతో గెలిపించినటువంటి ప్రజలకు మరిన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అప్పటికప్పుడు ఆచరణలు చేస్తూ ప్రజలకు ఆరోగ్య రీత్యా గుండె నొప్పి బాధితులకు కూడా కొండంత భరోసాగా రూ.45 వేలు విలువ పైగా ఉన్నటువంటి " టనెక్ట్ ప్లస్" ఇంజక్షన్ను గుండె నొప్పి వచ్చిన వారికి వెంటనే పరిసర ప్రాంత ఏరియా హాస్పిటల్ నందు ప్రథమ చికిత్సకు ప్రమాదా బారి నుండి నుండి కా పాడుటకు ఈ యొక్క ప్రత్యేకమైన ఇంజక్షన్లను రాష్ట్ర ప్రభుత్వం నారా చంద్రబాబునాయుడు గుండెనొప్పి బాధితులకు అందుబాటులో తీసుకొచ్చారు. ఎమ్మెల్యే నగిరి ఏరియా హాస్పిటల్ నందు ప్రత్యేక తనిఖీ నిమిత్తం ఏరియా హాస్పిటల్ నందు ఉన్న ఉన్నత వైద్యాధికారులందరికీ సిరప్‌లు, ఇంజక్షన్ అందుబాటులో ఉండాలని సూచించారు అత్యవసర పరిస్థితుల్లో డాక్ట ర్లు అందుబాటులో ఉండి సరైన చికిత్స రోగులకు అందించాలని, ఎలాంటి అలసత్వం ఉండకూడదని వారికి సూచించారు.

### నేడు పీఆర్టీయూ ఆవిర్భావదినోత్సం

**యాదమరి, మేజర్‌న్యూస్:** యాదమరిలో ఆదివారం పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సం మండల ఆద్యక్ష ప్రదాన కార్యదర్శుల శివప్రసాద్, మోహన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కనకాచారి తెలిపారు. ఈకార్యక్రమానికి జిల్లా, రాష్ట్ర నాయకులు, మహిళ నాయకులు వస్తున్నారు అని ఆయన తెలిపారు. అధిక సంఖ్యలో పీఆర్టీయూ కార్యకర్తలు విచ్చేసి కార్యక్రమంను విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సురేష్ రెడ్డి, ఆనందపిళ్లై పాల్గొన్నారు.

## వన వేణుగోపాలస్వామికి పాలాభిషేకం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి-ఆడారెడ్డిపల్లి గ్రామ సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామికి శని వారం పాలాభిషేకంతో పాటు అభిషేక పూజలు పూజలుఅత్యంత వైభవంగా జరిగాయి. వన వేణుగోపాల స్వామిని ప్రత్యేకంగా అలంకరించిపూజలు చేశారు. భక్తులు అభిషేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కార్యనిర్వాహకులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. శివకుమార్ తల్లి భాగ్యమ్మ జ్ఞాపకార్థంతాగునీటి వసతిని ఏర్పాటు చేపించారు.

## శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో బాల్య వివాహాలు నిర్మూలించాలి



**శ్రీకాళహస్తిఅర్బన్ మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం శివరాత్రి బ్రహ్మోత్సవాలలో బాల్య వివాహాలు నిర్మూలించాలని ప్రజా ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహమూర్తి చేతుల మీదగా గోడపత్రికలు ఆవిష్కరణ చేయడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీతే నేరమని తెలిపారు.

## 26 ఏళ్ల తర్వాత ఢిల్లీ చరిత్ర తిరగరాసిన ప్రధాని మోదీ



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని గోకుల్ సర్కిల్‌లో బిజెపి నాయకులు శనివారం బిజెపి 48 స్థానాల్లో ఘన విజయం సాధించినందుకు సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా నాయకులు అయుబ్ ఖాన్, నరసింహులు, జగదీష్ మాట్లాడుతూ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరు ఊహించిన విధంగా బిజెపి ఘనవిజయం సాధించిందని 12 ఏళ్ల ఆమ్ ఆద్మీ పార్టీ పాలనకు ఢిల్లీ ప్రజల చరమగీతం పాడారని ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ డబుల్ ఇంజన్ సర్కార్ నినాదం గట్టిగా పని చేసిందనిఎన్నడూ లేని విధంగా బిజెపికి దళిత , ఓబీసీ, ఓటర్లలు కనీ విని ఎరుగని రీతిలో నరేంద్ర మోదీ పాలన పై నమ్మకంతో బిజెపి పార్టీ కి ఘన విజయం చేకూర్చారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, వెంకటరెడ్డి, విజయ్, మల్లికా రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో బీజేపీ గెలుపుతో కూటమి నేతలు సంబరాలు



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** ఢిల్లీలో బిజెపి ఘన విజయం సాధించడంతో రేణిగుంట పట్టణంలో కూటమి పార్టీ, టిడిపి బిజెపి నేతలు సంబరాలు జరుపుకున్నారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి, కోలా ఆనంద్ ఆదేశాలతో రేణిగుంట పట్టణంలో ఎన్టీఆర్ కూడలి వద్ద విజయోత్సవ వేడుకలు టిడిపి, బిజెపి నాయకులు కార్యకర్తలు టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కూటమి నాయుకులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో డబుల్ ఇంజన్ సర్కారు వలన ఢిల్లీ అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ దేశాన్ని నాశనం చేస్తే.. కేజ్రీవాల్ ఢిల్లీని భ్రష్టు పట్టించారు. టిడిపి నాయకులు డి పుష్పనాదం రేణిగుంట పంచాయతీ వార్డు సభ్యులు ఎంజీ రెడ్డి, సాగర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన బీజేపీ నాయకుల సంబరాలు



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపుపై రొంపిచెర్ల బీజేపీ నాయకుల సంబరాలు అంబరాన్ని అంటాయి. రొంపిచెర్ల బస్టాండ్ సర్కిల్ లో బీజేపీ నాయకులు బాణసంచాలు కాల్చి, స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షుడు గెరిగ నాగరాజ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ నమ్మశక్యంగా వుందని, ఢిల్లీ ప్రజలు బీజేపీని ఆదరించి ఇంతటి ఘన విజయాన్ని అందించారని అన్నారు. ఆప్‌ను అనగతొక్కి, కాంగ్రెస్ ను ఖాళీ చేసి, ఢిల్లీలో బీజేపీ పాగా వేసిందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై నమ్మకంతో ఢిల్లీ ప్రజలు బీజేపీని గెలిపించాంన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం. వెంకటరమణ నాయుడు, మాజీ మండల అధ్యక్షుడు ఎ. వెంకటరమణ నాయు డు, బీజేపీ సీనియర్ నాయకులు ఎస్. వెంకటరమణ, శేషాద్రి నాయుడు, వి.వి. సుధాకర్ నాయుడు, ఎం. హరి ప్రసాద్, ఎం.గోపికృష్ణ, ఎస్.అశోక్, చంద్రయ్య, బూత్ అధ్యక్షుడు తేజ తదితరులు పాల్గొన్నారు.

## బర్త్ డేలకు వేదికగా పభుత్వ ఉన్నత పాఠశాల!

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పెద్దపంజాణిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణం బర్త్ డే పార్టీలకు వేదిక గా మారింది. కొందరు పూర్వ విద్యార్థులు పుట్టినరోజు వేడుకలకు స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణాన్ని వేదిక చేసుకున్నారు. పాఠశాల వాచ్మెన్ గతంలో రెండుసార్లు హెచ్చరించినా పూర్వ విద్యార్థులు ఖాతరు చేయడం లేదన్నారు.ఈ విషయమై స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయున్ని వివరణ కోరగా తాను రెండు రోజులుగా సెలవులో ఉన్నానని విషయం తన దృష్టికి రాలేదన్నారు. ఇదే విషయమై ఎంఈఓ1 ను వివరణ అడుగగా ఉన్నత పాఠశాల పర్యవేక్షణ తమ పరిధి లేదని తెలిపారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ చూపి పవిత్రమైన పాఠశాల ప్రాంగణాన్ని పర్యవేక్షణ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## 15 న చౌడేపల్లి మండల సర్వసభ్య సమావేశం

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండల సర్వసభ్య సమావేశం ఈనెల 15వ తేదీ ఉదయం పదిగంటల ముప్పై నిమిషాలకు మండల పరిషత్ సమావేశ హాలు నందు జరుగునని,ఈ కార్యక్రమం లో వివిధ శాఖల పనితీరు,గత సమావేశం అజెండా,అందులో సాధించిన ప్రగతి,సమీక్షా సమావేశం ఉంటుందని,ఈ కార్యక్రమానికి మండల స్థాయిలో గల ప్రతి డిపార్టుమెంటు ఖచ్చితంగా హాజరుకావాలని, అలాగే ప్రజా ప్రతినిధులు ఖచ్చితంగా హాజరై సమీక్షాసమావేశంలో పాల్గొనాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి లీలామాధవి తెలిపారు.

# ఢిల్లీలో బీజేపీ గెలుపు.. శ్రీకాళహస్తిలో సంబరాలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ నేతృత్వంలో శ్రీకాళహస్తి పట్టణంలోని బెరివారి మండపం కూడలి వద్ద భారీ స్థాయిలో విజయోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో డబుల్ ఇంజన్ సర్కారు వలన ఢిల్లీ అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ దేశాన్ని నాశనం చేస్తే.. కేజ్రీవాల్ ఢిల్లీని భ్రష్టుపట్టించారు. వాయు, రాజకీయ కాలుష్యంతో కలుషితం జరిగిందన్నారు. ఈ గెలుపు ఢిల్లీ అభివృద్ధికీ మలుపు అని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్వీ రమణ, పట్టణ అధ్యక్షులు ఆర్. హరీష్ రెడ్డి, వేదం కృష్ణయ్య, చిలకా రంగయ్య, సొట్ట సుకుమార్, బగీర్తి వెంకటేష్, కోలా గోవర్ధన్, కుప్ప ప్రసాద్, ధర్మయ్య యాదవ్, కూనాటి నాగరాజు, కోనేటి అయ్యప్ప, మోదుగుల నాగరాజు, రాఘవలు నాయుడు, హరీష్, మురళీ, వెంకటసుబ్బయ్య, పుణ్యం డిల్లీ కుమార్ రెడ్డి, అముదల మునిరాజ, కటికం చెందు, లింగబతిన గోపాల్, దక్కిలి శివ, నారాయణ, బొక్కసం యుగంధర్, కనపర్తి రవి తేజ, చొక్కాని రవిచంద్ర, పుచ్చకాయలు రమేష్ యాదవ్, హరి, డిల్లీ, రాజనాల, బిందు కుమార్, చిత్తికాటు బాలాజీ, గిరిధర్ సాయి, చైతన్య, సిద్దూ, ప్రదీప్, తులసి, పవన్, నాని, గాలి రమేష్ నాయుడు, అబ్దుల్లా, పేట సుబ్రమణ్యం తదితరులు ఉన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థ పదార్థాలు నిషేధం



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం అంజిమేడు పంచాయితీ రోడ్ సైడ్‌లో చికెన్ షాపుల నుంచి విచ్చల విడిగా వ్యర్థాలను తెచ్చి పారవేయడం జరుగుతుంది. ఈ సమస్యను పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకు వెళుతున్నప్పటికీ తూతూ మంత్రంలా సమస్య పట్ల వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు కాస్త చొరవ చూపించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఢిల్లీలో బీజేపీ విజయం గర్వించదగ్గ విషయం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** ఢిల్లీలో బీజేపీ అధికారంలోకి రావడం గర్వించదగ్గ విషయమని ఆ పార్టీ మండల అధ్యక్షులు కుమార్‌రాజు అన్నారు. శనివారం గాంధ్లమిట్ట కూడలివద్ద సంబరాలు జరుపుకున్నారు. అభివృద్ధి కోసం ఢిల్లీ ప్రజలు బీజేపీని ఆశీర్వదించారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తూ ఢిల్లీ మరింత అభివృద్ధి చెందేలా చేస్తారని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాంశెట్టి రాజశేఖర్, నడింపల్లి యువరాజు, శాంతన్ వర్మ, రోహిత్, మధు, సర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సును ఢీకొని ఇద్దరికి గాయాలు

**తడ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కొండూరు గ్రామ సమీపాన జాతీయ రహదారిపై శనివారం సూళ్లూరుపేట నుండి తడవైపుకు వెళుతున్న ఓ ప్రైవేట్ బస్సు ను వెనక నుండి బైక్ ఢీకొనడంతో బైక్ పై ప్రయాణిస్తున్న నెల్లూరుకు చెందిన సినోఫర్ మహమ్మద్ గుమ్మడిపూడికి చెందిన జ్యోతి బాబే గాయపడ్డారు. దీంతో స్థానికులు తడ పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు హుటాహుటినా చేరుకొని క్షతగాత్రులను తడ హైవే మొబైల్ వాహనం సహాయంతో సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కే కొండప నాయుడు తెలిపారు.



## విద్య తోటే ఉన్నత ఆశయాలు సాధ్యం

### - విజయం విద్యా సంస్థల అధినేత తేజోమూర్తి



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** విద్య తోటే ఉన్నత ఆశ యాలు సాధ్యమవు తాయని విజయ విద్యా సంస్థల అధినేత తేజో మ్మూర్తి పేర్కొన్నారు. శనివారం నగరం లోని స్థానిక నాగయ్య కళాక్షేత్రం నందు విజయం జూనియర్ కాలేజ్ 16వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజయం విద్యా సంస్థల అధినేత తేజోమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు విద్యను నిర్లక్ష్యం చేయరాదని, ఉన్నత స్థానాలను అధిరోహించాలంటే విద్య అత్యంత కీలకమైనదని విద్యార్థులకు తెలిపారు. డైరెక్టర్ శైలజ మూర్తి మాట్లాడుతూ తమ విద్యాసంస్థల విద్యాభ్యాసం చేసిన విద్యార్థులు ఉన్నత స్థానాలను అధిరోహించి, విద్యా సంస్థకు, తల్లితండ్రులకు వన్నె తెచ్చే విధంగా ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు శరత్‌చంద్ర, సుధాకర్, కళాశాల ప్రిన్సిపాల్ జీవన్ కుమార్, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బహుళ జాతీయ కంపెనీకి 16 మంది ఆర్‌కే విద్యార్థులు ఎంపిక



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** ప్రముఖ బహుళ జాతీయ కంపెనీ స్మార్ట్ ఇడి ఇన్నొవేషన్స్ బెంగుళూరు వారు నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో నగరంలోని స్థానిక నాయుడు బిల్డింగ్స్ నందుగల ఆర్‌కే డిగ్రీ కళాశాల విద్యార్థులు 16 మంది ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ రమేష్‌బాబు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో 50మంది విద్యార్థులు పాల్గొనగా 16 మంది ఎంపికయ్యారని కంపెనీ సభ్యులు ప్రకటించారు. వీరికి 3 నెలల శిక్షణ ఉంటుందని తెలిపారు. ఎంపికైన వారికి ఏడాదికి రూ 4 లక్షల నుంచి 6 లక్షల వరకు వేతనం చెల్లిస్తారన్నారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ డి.కె. బద్రినారాయణ, ప్రిన్సిపాల్ ఎం. రమేష్ బాబు అభినందించారు.

## మోదీపై నమ్మకం ఢిల్లీలో బీజేపీ విజయం



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ విజయం సాధించడంతో దేశ వ్యాప్తంగా సంబరాలు జరుపుకున్నారు. బిజెపి నేతలు శనివారం రేణిగుంట గ్రామీణ ప్రాంతం కేఎల్ఎం కూడలి వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్షత్రియ ఫైనాన్స్ డైరెక్టర్ జీ పాలెం తేజవతి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తేజ వతి మాట్లాడుతూ సుదీర్ఘ విరామం తర్వాత ఢిల్లీలో కమలం వికసించిందని ప్రజలు ఆషాడభూతి పరిపాలన నుండి ఢిల్లీ ని విముక్తి చేశారని నరేంద్ర మోదీ నాయకత్వంలోని దేశాభివృద్ధిలో ఢిల్లీని మమేకం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు లింగారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, బాలాజీ, సాయి, రాజశేఖర్, హరి, జనార్ధన్, అపర్ణ పాల్గొన్నారు.

## వైకాపా మండల కన్వీనర్‌కి ఘన సత్కారాలు



**బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో పార్టీ ఆదేశాల మేరకు నూతనంగా మండల అధ్యక్షులుగా ఎన్నికైన కె.మణి నాయుడును వైయస్సార్ పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాట్లాడుతూ మండల ప్రజలకి ముందుగా మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ అవకాశంలో నాతో వెన్నంటి ఉండి నన్ను ముందుకు నడిపిస్తున్న మండల నాయకులు, కార్యకర్తలుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఆర్టీఐ వింగ్ అధ్యక్షులు రవిరెడ్డి, జిల్లాఎస్సీ సెల్ నాయకులు ఉగ్గుమూడి గురవయ్య ఎఎంసి చైర్మెన్ దివ్యాంగుల అధ్యక్షులు దేవదాస్ రెడ్డి, సురుతుపల్లి మాజీ ట్రస్ట్ బోర్డ్ మెంబెర్ అజయ్ రెడ్డి, హరనాథ్ రెడ్డి, జిల్లా క్రియాశీలక సభ్యులు గోపాల్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, మాజీ సర్పంచ్ గురవయ్య, సంజీవయ్య వై.ప్రసాద్ పాల్, కోటేశ్వరరావు, జయచంద్ర నాయుడు, వెంకటేశ్వర్లు, పరందమయ్యా, తలారి వెట్టు సర్పంచ్ ప్రసాద్, సిద్దేశ్వర్, చంద్ర, కార్యకర్తలు, నాయకులు, యూత్ నాయకులు, అభిమానులు, పాల్గొన్నారు.

# 26 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

## ముగ్గురు స్మగ్లర్లు అరెస్ట్

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** కరకంబాడి సమీపంలోని నెలవాగు రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో డంప్ చేసి ఉంచిన 26 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకొని, ముగ్గురు స్మగ్లర్లను అరెస్టు చేసినట్లు తిరుపతి రేంజ్ అటవీ క్షేత్రాధికారి బి.సుదర్శన్ రెడ్డి తెలిపారు. వీరికి అందిన రహస్య సమాచారం మేరకు తిరుపతి జిల్లా అటవీ శాఖ అధికారి వివేక్ ఆదేశాలతో శుక్రవారం రాత్రి సిబ్బందితో కలిసి కరకంబాడి వద్ద ఉన్న రైల్వే బ్రిడ్జి వద్దకు చేరుకొని కాపుకాశామన్నారు. రాత్రి 10గంటల ప్రాంతంలో రెండు ద్విచక్ర వాహనాల లో నలుగురు వ్యక్తులు దాచి ఉంచిన ఎర్రచందనం దుంగలను బయటకు తీస్తుండగా, అదుపులోకి తీసుకున్నామన్నారు. వారిలో రఘు అనే వ్యక్తి పారిపోయాడని తెలిపారు. రెండు మోటార్ సైకిల్‌లను, అలాగే 26 ఎర్ర చందనం దొంగలను స్వాధీనం చేసుకున్నామన్నారు వాహనాలతో సహా ఎర్రచందనం దుంగల విలువ సుమారు 26 లక్షల రూపాయల విలువ ఉంటుందని రేంజ్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ దాడులలో తిమ్మినాయుడుపాలెం సెక్షన్ ఎఫ్ఎస్ఓ రమేష్ బాబు, ఎఫ్‌బిఓలు వెంకటేశ్వరరావు, కిషోర్ కుమార్, సురేష్ బాబు, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.



# టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రజా దర్బార్

- ★ ప్రజా సమస్యలు పరిష్కారానికి నిరంతర కృషి
- ★ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే పులివర్తి నాని
- ★ ప్రజల వద్ద నుండి స్వీకరించిన అర్జీలను త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చిన ఎమ్మెల్యే
- ★ ప్రతి శనివారం చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు తెలిపిన ఎమ్మెల్యే పులివర్తి నాని





**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్టు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. చంద్రగిరి నియోజక వర్గంలోని అన్ని మండలాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికి తిరుపతి రూరల్ మండలంలోని రఘునాథ రిసార్ట్స్ లోని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రజాదర్బార్ నిర్వహించారు. ఆరు మండలాల్లోని పలువురు ప్రజలు తాము ఎదుర్కొంటూ ఉన్న సమస్యలను వివరిస్తూ వినతి పత్రాలను ఎమ్మెల్యేకి అందించారు. ఎమ్మెల్యే నాని ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరిస్తూ ఆయా మండలాలకు సంబంధించిన అధికారులకు అందించారు. ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ ప్రతి సోమవారం చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా అధికారులు చేపట్టే సమస్యల పరిష్కార వేదికకు దీనిని అదనంగా నిర్వహిస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. గత పాలకులు అనుసరించిన దుర్మార్గపు విధానాలతో పల్లెలలో ప్రశాంతత లేకుండా సమస్యలతో సతమతమవుతున్నారని చెప్పారు. నాటి విధ్వంసక పాలన దుష్ఫలితం నేటికీ కూడా ప్రజలను వెంటాడుతున్నదని వాపోయారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూర దృష్టి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రజలకు మేలు చేయాలని ఉద్దేశంతో మంచి ప్రభుత్వం మంచి పాలన ప్రజలకు అందించాలనే యువ నాయకుడు ఐటి విద్య శాఖ మంత్రి నారా లోకేష్ పట్టుదలతో ప్రజలు పడుతున్న కష్టాల నుంచి బయట పడాలని ఎమ్మెల్యే తెలిపారు. అధినాయకత్వం ఆదేశాలతో అనుక్షణం ప్రజా సంక్షేమానికి సమస్యల పరిష్కారానికి తాను అంకితభావంతో పని చేస్తున్నానన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎక్కడ కూడా రాజకీయ కక్షలకు వర్గ విభేదాలకు ప్రాంతాల తారతన్యానికి తావు లేదన్నారు. అధికారులందరూ ప్రజలు అందించిన వినతి పత్రాలను శాఖల వారీగా పరిశీలించి పరిష్కారానికి చొరవ చూపాలని ఆదేశిస్తున్నట్లు చెప్పారు. చంద్రగిరి నియోజకవర్గంను సమస్యల రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గంలోని అన్ని మండలాలకు సంబంధించిన కూటమి పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.





# శ్రీరామకృష్ణ తీర్థ ముక్కోటి ఏర్పాట్లపై సమీక్ష

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో ఫిబ్రవరి 12వ తేదిన జరగనున్న శ్రీరామకృష్ణ తీర్థ ముక్కోటి ఏర్పాట్లపై టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి శుక్రవారం తిరుమల గోకులం సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ఆయన మాట్లాడుతూ తిరుమలలో జరిగే అతి ముఖ్యమైన తీర్థ ఉత్సవాలలో ఒకటైన రామకృష్ణతీర్థ ముక్కోటికి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. యాత్రికుల కోసం రేడియో బ్రాడ్ కాస్టింగ్ ద్వారా ప్రకటనలు, డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. అదేవిధంగా టీటీడీ భద్రతాసిబ్బంది, పోలీసుల సమన్వయంతో భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. అనంతరం, అన్నప్రసాదం, తాగునీరు, వైద్యం సదుపాయాలు, అటవీ శాఖల ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. అధిక బరువు, ఆస్తమా, గుండె సంబంధిత సమస్యలు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న యాత్రికులను, వృద్ధులను, పది ఏళ్లలోపు చిన్నారులను అనుమతించబోమని తెలియజేశారు. కాగా, గోగర్భం డ్యామ్ పాయింట్ నుండి పాపవినాశనం వరకు యాత్రికులను తరలించేందుకు పెద్ద సంఖ్యలో బస్సులను ఏర్పాటు చేస్తోంది. ఫిబ్రవరి 12వ తేదీ ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే యాత్రికులను ఈ తీర్థానికి అనుమతిస్తారు. ఈ సమావేశంలో ఈఈ సుబ్రహ్మణ్యం, విజిఓ సురేంద్ర, డీఎఫ్ఓ శ్రీనివాసులు, తిరుమల పోలీసు ఉన్నతాధికారులు, ఇతరులు పాల్గొన్నారు.



# సోలార్ విద్యుత్‌తో ఆదా: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. సూర్యఘర్ పథకంపై అవగాహనకు ఏపి ఎస్పీడీసిఎల్ సోలార్ కంపెనీలతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. ఆదివారం వరకు ఈ ఎగ్జిబిషన్ జరగనుంది. సోలార్ కంపెనీలు ఏర్పాటు చేసిన సోలార్ ప్యానల్స్‌ను అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. 2024లో కేంద్ర ప్రభుత్వం సూర్య ఘర్ యోజన పథకం తీసుకొచ్చిందని ఈ పథకం కింద సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకునే వారికి యాభై శాతం సబ్సిడి ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. 2027 నాటికి కోటి ఇళ్ళకు సౌర విద్యుత్ అందించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించిందని ఆయన చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోది ఆలోచనలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సాహిస్తున్నారని ఆయన తెలిపారు. సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుతో నాలుగేళ్ళకు పెట్టిన ఖర్చు తీరిపోను 26 ఏళ్ళ పాటు సౌర విద్యుత్ పొందవచ్చని ఆయన వివరించారు. బ్యాంకులు సైతం ఈ పథకానికి తక్కువ వడ్డీతో లోన్లు ఇస్తాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సీజీఎంలు రమణదేవి, డిఎస్ వరకుమార్, ఎస్ఈ సురేంద్ర నాయుడు, ఈఈ చంద్రశేఖర్ రావు, డీఈ బాలాజీ పాల్గొన్నారు.



జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

సూర్య
www.suryaa.com


## ఢిల్లీలో బీజేపీ విజయం సంతోషకరం

**- జిల్లా మాజీ అధ్యక్షులు డా. చంద్రప్ప**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఢిల్లోలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం గర్వించదగ్గ విషయమని తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డా. చందప్ప వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి కోసం ఢిల్లీ ప్రజలు బీజేపీని ఆశీర్వదించారని ఆయన గుర్తు చేశారు. గత 10 సంవత్సరాల ఆమ్ ఆద్మీ పార్టీ పాలనలో ఢిల్లీలో అభివృద్ధి కుంటుబడిందని. అందుకే ఆ పార్టీని ప్రజలు తిరస్కరించారని డా. చంద్రప్ప ఆరోపించారు. అవినీతికి ఆస్కారం లేకుండా పరిపాలన చేస్తానని అధికారంలోకి వచ్చిన కేజ్రీవాల్, అవినీతే ఏకైక ఆశయంగా ఆమ్ ఆద్మీ పార్టీని నడిపించారని ఆయన దుయ్యబట్టారు. దేశంలో అభివృద్ధి కేవలం బీజేపీతోననే సాధ్యమనే వాస్తవాన్ని దేశ ప్రజలు గ్రహించారని ఆయన అన్నారు. ఇకనైనా ఆమ్ ఆద్మీ పార్టీతో పాటు ఇతర ప్రాంతీయ పార్టీలు ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం కాకుండా అభివృద్ధి కోసం. ప్రజల సంక్షేమం కోసం పని చెయ్యాలని డా. చంద్రప్ప హితువు పలికారు. ఢిల్లీలో బీజేపీ విజయంతో కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తూ ఢిల్లీ మరింత అభివృద్ధి చెందేలా చేస్తారని ఆయన ప్రశంసించారు.

## విజయవాణి ఈ-టెక్నో ఒలింపియాడ్ స్కూల్. సైన్స్ ఫెస్ట్




**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి విజయవాణి టెక్నో స్కూల్ సైన్స్ ఫెస్టివల్ కార్యక్రమం జరుగుతున్నది. ఈ కార్యక్రమానికి అందరూ హాజరుకావాలని కరస్పాండెంట్ చంద్రశేఖర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాణి ఈ-టెక్నో ఒలింపియాడ్ స్కూల్, శ్రీకాళహస్తి సైన్స్ ఫెస్ట్ 2025 ఫిబ్రవరి 9 నుండి 11 వతేదీ వరకు జరుగుతుంది. ఈ ఫెస్ట్ విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలను, సృజనాత్మకతను, పరిశోధనాత్మక ఆవిష్కరణలను ప్రదర్శించడానికి ఒక అద్భుతమైన కార్యక్రమం చేస్తున్నాము. ఫిబ్రవరి 9.10 ప్రజలు సందర్శన కార్యక్రమం ఉంటుంది. 10 ఫిబ్రవరి 2025 జడ్జీల విచారణ విజేతలును ఎంపిక చేసి బహుమతులు అందజేయడం జరుగుతుంది. విజయవాణి ఈ-టెక్నో ఒలింపియాడ్ స్కూల్ శ్రీకాళహస్తి ఈ ఫెస్ట్‌లో విద్యార్థులు విభిన్నమైన శాస్త్రీయ మోడల్స్, ప్రయోగాలు, ప్రదర్శనలు ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించ నున్నారు. విజిటర్స్ ఛాయిస్ అవార్డ్ కోసం మీడియా ప్రతినిధులు కూడా ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనాలని కోరుతున్నాము.

## రాజనాలలో ప్రత్యేక పూజలందుకున్న ఆంజినేయస్వామి



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రం, సత్య ప్రమాణాలకు నిలయమైన రాజనాల బండ వీరాంజనేయ స్వామి వారి ఆలయంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు సత్య ప్రమాణాలు చేయడానికి సిద్దమయ్యారు. ఇక్కడ గత మూడు నాలుగు తరాలుగా సత్య ప్రమాణాలు చేయడం పరిపాటుగా వస్తుంది. మన వస్తుసామాగ్రి, నగలు, ఏదైనా కాని ఇక్కడ సత్య ప్రమాణం అంటే దొంగలు, నిజాలు బయటపడుతాయి. ఐతే గత ఏడాది వరకు ఈ దేవస్థానం దేవాదాయ శాఖ పరిధి లో ఉండేది ప్రస్తుతం తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలో ఉండటం వలన అధిక ప్రాచుర్యం పొందుతుంది. భక్తులు ఎక్కువ సంఖ్యలో వస్తున్నారు.

## 9న స్థానికులకు శ్రీవారి దర్శనం టోకెన్లు

**తిరుమల మేజర్ న్యూస్:** ఈనెల 11న స్థానికులకు శ్రీవారి దర్శనం కోసం ఫిబ్రవరి 9న తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో, తిరుమలలోని బాలాజీ నగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో దర్శన టోకెన్లు జారీ చేస్తారు. ఫిబ్రవరి 4న రథసప్తమిని దృష్టిలో ఉంచుకుని టీటీడీ స్థానికుల దర్శనాన్ని నెలలో మొదటి మంగళవారం నుంచి ఫిబ్రవరి నెలలో రెండో మంగళవారానికి వారానికి మార్చిన విషయం తెలిసిందే.

## తిరుపతిలో నూతన చెన్నై ఫెర్టిలిటీ సెంటర్ హాస్పిటల్ ప్రారంభోత్సవం

**- చెన్నై ఫెర్టిలిటీ సెంటర్ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి పట్టణం ఎయిర్ బైపాస్ రోడ్డులోని ఎస్. జీ.హెచ్.ఆర్ కళాశాల సమీపంలో గంగాధర్ నియోజకవర్గం ఎమ్మెల్యే, చీఫ్ విప్ థామస్ తిరుపతిలో నూతనంగా ఏర్పాటు చేసిన చెన్నై ఫెర్టిలిటీ సెంటర్ హాస్పిటల్ ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరైనారు .అనంతరం చెన్నై ఫెర్టిలిటీ సెంటర్ హాస్పిటల్ లో మొదటి అంతస్తులోని ఆపరేషన్ థియేటర్ ను ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# నేడు , రేపు సూర్య ఘర్ యోజన అవగాహన మేళా

**- సూర్య ఘర్ యోజన అవగాహన మేళాకు ముఖ్య అతిథిగా హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని**





తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్: తిరుపతి జిల్లాలో ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకంపై అవగాహన కల్పించేందుకు ఈ నెల ఫిబ్రవరి 8, 9 తేదీలలో ప్రజల్లో పెద్ద ఎత్తున సూపరింటెండింగ్ ఇంజినీర్ ఆఫీసు నందు అవగాహణ మేళా ఏర్పాటు చేశామని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, ఎస్పీడీసీఎల్ ఎస్.ఈ సురేంద్ర నాయుడు తెలిపారు. ఈ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుతో సొంతంగా విద్యుత్ ను ఉత్పత్తి చేసే బిల్లుల భారాన్ని తగ్గించుకునేందుకు వీలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు దేశ వ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపిన ఎమ్మెల్యే పులివర్తి నాని . చంద్రగిరి నియోజకవర్గంలోని ప్రజలు, ప్రతి ఒక్కరూ సూర్య ఘర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపిన ఎమ్మెల్యే. ఈ పథకంలో భాగంగా గృహ వినియోగదారులు తమ ఇళ్లపై సోలార్ ప్యానెల్స్‌ను ఏర్పాటు చేసుకుని విద్యుత్ బిల్లులను గణనీయంగా తగ్గించుకోవచ్చని వివరించారు. ప్రతి ఇంటి రూఫ్‌టాప్‌పై 1 కిలోవాటుకు రూ. 30,000, 2 కిలోవాట్లకు రూ. 60,000, 3 కిలోవాట్లకు రూ. 78,000 చొప్పున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు రాయితీ ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు ఈ పథకం ద్వారా వినియోగదారులు ఇంటికి సరిపోయ విద్యుత్ పోగా మిగిలిన విద్యుత్‌ను ప్రభుత్వ సంస్థలకు విక్రయించడం ద్వారా సంవత్సరానికి రూ. 18,000 వరకు ఆదాయం సంపాదించుకోవచ్చు అని వినియోగదారులకు తెలిపిన ఎమ్మెల్యే. సౌర శక్తి వినియోగం వల్ల విద్యుత్ అవసరాలను స్వయంగా తీర్చుకోవడంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీడీసీఎల్ అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఘనంగా ఏపీ ఫోరం ఫర్ అంగన్వాడి యూనియన్ వార్షికోత్సవం



**పలమనేరు, మేజర్ న్యూస్:** ఏపీ ఫోరం ఫర్ అంగన్ వాడి వర్కర్స్, హెల్పర్స్ , అండ్ మినీ వర్కర్స్ యూనియన్ ప్రథమ వార్షికోత్సవాన్ని పట్టణంలో జాతీయ మానవ హక్కుల కార్యాలయం నందు ఆ యూని యన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సరస్వతి అధ్యక్షతన భారీ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ ప్రథమ వార్షికోత్సవానికి ఆ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు డి.వి మునిరత్నం ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... ఏపీ ఫోరం పర్ అంగ న్వాడి యూనియన్ ఏర్పడి ఒక సంవత్సరం గడుస్తున్న సందర్భంగా వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. ప్రారంభము నుండి కూడా ఇప్పటివరకు తమ యూనియన్ అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు,మినీ వర్కర్ల సమస్యలపై నిరంతరం పోరాడుతున్నామని తెలిపారు. అంగన్వాడీలకు ఉన్న సమస్యలను ఇప్పటికే అనేక చోట్ల ముందుండి యూనియన్ పరిష్కారం చేసిందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు పడుతున్న బాధలను దృష్టిలో పెట్టుకొని ప్రత్యామ్నాయంగా ఫోరం పర్ అంగన్వాడి యూనియన్ ను ఏర్పాటు చేశామని తమ యూనియన్ దోపిడీ స్వార్థం లేని సహకారం అందించడానికి అంగన్వాడీలను భుజం తట్టి మేల్కొల్పడానికి సిద్ధంగా ఉందన్నారు. అలాంటి నిజాయితీ నిబద్ధతతో పనిచేస్తున్నాం కాబట్టి తమ యూనియన్ను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి అంగన్వాడి సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చల్లో ఆహ్వానించడం శుభ పరిణామం అన్నారు. అదే స్ఫూర్తితో రాష్ట్రములో అంగన్వాడిలకు ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. భవిష్యత్తులో అంగన్వాడీలకు సమస్య వచ్చినప్పుడు నిర్భయంగా తమ యూనియన్ దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వాసుపత్రిలో పిల్లలకు సంబంధించిన జనన ధ్రువ పత్రాలను సకాలంలో పంపిణీ చేస్తే అంగన్వాడీలు ఆధార్ కార్డులు తీసుకోవడానికి వీలుంటుందని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిలకమ్మా, నాగరత్న, భాగ్యలక్ష్మి, నిర్మల, మునెమ్మ, కవితమ్మ, శ్రీదేవి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## చెల్లప్ప మేస్త్రి అంబేద్కర్ భవనానికి, నాగిశెట్టి ధర్మయ్యకి ఎటువంటి సంబంధం లేదు



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** నాగశెట్టి ధర్మయ్య అనే వ్యక్తికి తిరుపతి చల్లప్ప మేస్త్రి అంబేద్కర్ భవనానికి ఎటువంటి సంబంధం లేదని, అతనిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘము నుండి ఎప్పుడో బహిష్కరించారని, ఇప్పుడు కొత్తగా అన్యాయ బద్ధంగా తప్పుడు సంఘంతో చలామణి అవుతూ జిల్లాల్లో తిరుగుతూ నేనే రాష్ట్ర షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘానికి అధ్యక్షుడు అంటూ చెప్పుకుంటూ జిల్లాల్లో షెడ్యూల్ కులాల సంఘం ఏర్పాటు చేస్తామంటూ వేలాది రూపాయలు వసూలు చేస్తూ మోసం చేస్తున్నాడని, అతను ప్రకటించిన సంఘం చెల్లుబాటు కాదని శ్రీ చెల్లప్ప మేస్త్రి మెమోరియల్ అంబేద్కర్ భవన్ తిరుపతి చైర్మన్ డాక్టర్ పరమశివన్, సెక్రటరీ నాగేశ్వరరావు విమర్శించారు. శనివారం తిరుపతి అంబేద్కర్ భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... 2023 సంవత్సరంలో విజయవాడలో జరిగిన నిజమైన ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ లో మేము పరమ శివన్ నాయకత్వంలో పనిచేస్తామని రాతపూర్వకంగా జనరల్ బాడీ సమక్షంలో ప్రకటించారని , అవునా కాదా అని వారి ఆత్మ విమర్శన చేసుకోవాలన్నారు. ప్రస్తుతం కొంతమందితో కలిసి అంబేద్కర్ భవనంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరిఅయినది కాదన్నారు. అంబేద్కర్ భవనంలో బాడుగు రూపంలో వచ్చే ప్రతి రూపాయి కూడా బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నామని, దేనికి ఎంత ఖర్చు పెడుతున్నామో కూడా రాతపూర్వకంగా లెక్కలు ఉన్నాయని తెలిపారు. కొంతమంది భవన కమిటీలో పదవులు ఇవ్వలేదని కమిటీతో విభేదించి, బ్యాంకు అధికారులను తప్పుడు ఫిర్యాదులుతో భయపెట్టి బ్యాంక్ అకౌంట్ నిలుపుదల చేస్తే, హైకోర్టును ఆశ్రయించి తిరిగి బ్యాంక్ అకౌంటు లావాదేవీలను పునర్దించామని తెలిపారు. అంబేద్కర్ భవన నిర్మాణానికి ఎంపీ నిధులతో బిల్డింగు నిర్మిస్తానని ముందుకు వస్తే, కొంతమంది ఎటువంటి భవనాలు నిర్మించకూడదని అధికారులకు లెటర్లు రాయడంతో భవన నిర్మాణం ఆగిపోయిందని ఆరోపించారు. అంబేద్కర్ వాదుల్లారా రాండి ఇకనైనా అంబేద్కర్ భవన నిర్మాణానికి, జాతి అభివృద్ధికి కలిసి పని చేద్దాం.




## ప్రభుత్వ విప్ థామస్‌కు అభినందనలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ విప్ గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ ను జీడీ నెల్లూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండయ్య, ఉపాధ్యక్షులు మరకాలకుప్పం సుధాకర్, రమేష్ లు అభినందనలు తెలిపారు. తిరుపతి పట్టణంలో చెన్నై ఫెర్టిలిటీ సెంటర్ను ప్రారంభించిన సందర్భంగా ఎమ్మెల్యే థామస్ ను అభినందించారు. ప్రజలకు అనుగుణంగా వైద్యం అందించడానికి ఫెర్టిలిటీ సెంటర్ను ప్రారంభించడం హర్షింపదగ్గ విషయం అన్నారు.